# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 22 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 49 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

### షేక్ హసీనాకు ఎయిర్‌పోర్టులో స్వాగతం



న్యూఢిల్లీ,జూన్21: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లా ప్రధాని హసీనాకు కేంద్ర సహాయ మంత్రి మిగతా 2లో..

## రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా ?

### నాలుగు రాష్ట్రాల ఎన్నికలకోసం నడ్డా కొనసాగింపు



న్యూఢిల్లీ,జూన్21: బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో ఆ పార్టీ నేతగా కొనసాగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. జేపీ నడ్డా బీజేపీ అధ్యక్ష పదవి ఈ నెలతో ముగియనుంది. అయితే మరికొద్ది మాసాల్లో నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల క్రతువు పూర్తయ్యే వరకు మిగతా 2లో..



## బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి

# భారీ షాక్

### కీలక నేతగా చెప్పుకునే పోచారం పార్టీ ఫిరాయింపు

## స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి పోచారం ఇంటికి రాక

కొడుకు రాజకీయ ఎదుగుదల కోసం 'చేతి'లోచేయి కలిపిన పోచారం..!

కొడుకు భాస్కర్ రెడ్డి కోసం పార్టీ మారక తప్పలేదా..?

బిఆర్ఎస్ పార్టీ నేతల్లో మొదలైన కలవరం..!

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే వివిధ పార్టీలకు చెందిన ఒక్కొక్కరి నీ పార్టీలోకి ఆహ్వానించడం పరిపాటి, అదేవిధంగా పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు చేస్తున్న ప్రయత్నం లో భాగంగా పేరు ప్రఖ్యాతులు, పలుకుబడి, ప్రజాదరణ, ఉన్న ప్రతి ఒక్క ముఖ్య నేతలను ఒక్కొక్కరిగా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పట్టారు. అందులో భాగంగానే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మాజీ స్పీకర్ , కెసిఆర్ కు నమ్మిన నాయకుడు పార్టీ మారక తప్పలేదు అని చెప్పవచ్చు, కారణాలు ఏది ఏమైనా ఎట్టకేలకు తనయుడు భాస్కర్ రెడ్డి కొరకు పార్టీ మారినట్టు కొందరు రాజకీయ విశ్లేషకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి జూన్ 21: తెలంగాణలో బీఆర్ఎస్ కు మరో బిగ్ షాక్, ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పే నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం ఆ పార్టీ ని వీడి కాంగ్రెస్ లో చేరేందుకు రంగం సిద్ధం అయ్యారని భావిస్తున్నారు..?ఈ మేరకు శుక్రవారం ఉదయం పోచారం శ్రీనివాసరెడ్డి ఇంటికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లారు. వీరి భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరాలని పోచారం ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అని స్థానికుల సమాచారం. పోచారం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరితే మిగతా 2లో..



## రుణమాఫీపై వీడిన

# సందిగ్ధత

### తెలంగాణ రైతాంగానికి

# శుభవార్త

### ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ

- కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం
- ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
- 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణన
- 2018 డిసెంబరు 12నుంచి 2023 డిసెంబరు 9వరకు వర్తింపు
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేంవత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది.

హైదరాబాద్,జూన్21: ఎన్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా? ఒకేసారి చేయాలా? మిగతా 2లో..

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

### ఎన్‌డిఏ విజయంతో మరోమారు అధికారం

- కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ
- ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు
- శ్రీనగర్‌లో యోగాసనాలు వేసిన ప్రధాని
- యోగాతో ఆరోగ్యాన్ని సాధించవచ్చని వెల్లడి



శ్రీనగర్,జూన్21: 'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ మిగతా 12లో..




## సింగరేణికి నష్టంరాకుండా

# చూస్తా..

### తెలంగాణ బిడ్డగా అది నా బాధ్యత

- కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి
- సింగరేణికి కొత్త గనులు కేటాయించాలన్న భట్టి
- త్వరలోనే అఖిలపక్షంతో ప్రధానిని కలుస్తానని వెల్లడి

హైదరాబాద్,జూన్21: సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49శాతం వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 10వ బొగ్గు వేలం ప్రక్రియను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మిగతా స్టేట్ రౌండప్ లో

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి 300 కోట్ల అక్రమాలు

### సోదాల్లో అనేక అక్రమాల గుర్తించాం

### ప్రకటన విడుదల చేసిన ఈడీ

హైదరాబాద్,జూన్21: మైనింగ్ పేరుతో బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న ఎమ్మెల్యే ఇల్లు, ఆఫీసులపై మనీలాండరింగ్, హవాలా మిగతా 12లో..

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

- భర్తకు ఫోన్‌చేసిన మరుక్షణం ఉరేసుకుని బలవన్మరణం
- కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్న పోలీసులు




కరీంనగర్/హైదరాబాద్,జూన్21: కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్ అల్వాల్ పంచశీల కాలనీలోని ఇంట్లో గురువారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గత 12 సంవత్సరాల క్రితం రూపదేవిని ప్రేమించి వివాహం చేసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. భార్య రూపాదేవి మధ్య మనస్పర్థలు ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతుంది. మిగతా 12లో..

## ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కని ఊరట

- కవిత బెయిల్ జూలై 9వరకు పొడిగింపు
- కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు స్టే.. తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ,జూన్21: ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట దక్కడం లేదు. ఆమె బెయిల్‌ను కోర్టు తిరస్కరించడమే గాకుండా జులై9 వరకు కస్టడీని పొడిగించింది. ఇక ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేసినా, ఇడి వాల్ మిగతా 2లో..


మిగతా 2లో..

## బొగ్గుగనుల వేలంతో

# సింగరేణికి ఉరి

- కాంగ్రెస్, బిజెపిలకు తెలంగాణపట్ల సోయిలేదు
- మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి
- సింగరేణిని కాపాడే ఉద్దేశ్యం కాంగ్రెస్‌కు లేదు
- మోడీతో కలసి రేవంత్ కుమ్మక్కయ్యారు
- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ ఆరోపణ

హైదరాబాద్,జూన్21: సింగరేణి బొగ్గు గనులను వేలం వేయడం అనేది.. సింగరేణికి ఉరి వేయడమే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల పట్ల కాంగ్రెస్, బీజేపీ నేతలకు సోయి లేదు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం కుట్రలను ఖండించాం. కేసీఆర్ కదిలిన తర్వాతే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించబోమని అసెంబ్లీలో తీర్మానం చేశారు. గోదావరి జలాల తరలింపుపై గతంలో కేసీఆర్ గళమెత్తారు. ఇప్పుడు గోదావరి నీళ్లు దోచుకుపోతుంటే రేవంత్ రెడ్డి స్పందించలేదు. సింగరేణిని మిగతా 12లో..



# సంపాదకీయం

## కులరహిత సమాజం మన లక్ష్యం కావాలి !

కులరహిత సమాజం కావాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ వారే మళ్లీ కులాల కుంపట్లు పెడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కులగణన ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని హామీ ఇచ్చింది. ఇది ఓ రకంగా కాంగ్రెస్‌కు ఇండియా కూటమికి కలసి వచ్చింది. అందుకే కూటమి సీట్లు పెరిగాయి. బిజెపి సీట్లు తగ్గాయి. దేశంలో రాజకీయ పార్టీలు కులాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజానికి ఆర్థిక సర్వే జరగాలి. ఏకులంలో ఎంతమంది అన్నది కాకుండా కేవలం ఆర్థిక పరిస్థితులను మదింపు చేసి కుటుంబాల సంఖ్యను లెక్క తీస్తే వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చేయాలి. ఆర్థికంగా కుంగిపోతున్న వారిని కులాలుగా కాకుండా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నవారిగా చూడాలి. కానీ రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఇలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రజలు కూడా కులాలు ఉండాలనే కోరుకుంటున్నారని, మొన్నటి ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. యూపిలో ఫలితాలే ఇందుకు నిదర్శనం. అందుకే కులాలు, మతాలు ఉండవద్దంటున్న వారే ఉమ్మడి పౌరస్మృతి అనగానే ఉలిక్కిపడుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులు ముందుంటారు. వారి తరవాత ముస్లిం ఓట్ల భయంతో కాంగ్రెస్ తదితర పార్టీలో జతకడతాయి. దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అన్న పదం రాగానే ఈ పార్టీలకు వణుకు పుడుతుంది. దేశం ఏమైనా ఫర్వాలేదు. దేశంలో ఓట్లతో లబ్ది పొందడమే వారికి కావాలి. కులాలు వద్దంటారు. మతాలన్నీ సమానమంటారు. అందరిలో ప్రవహించేది ఒకే రక్తం అంటూ గొంతు చించుకుంటారు. చట్టం వద్దకు వచ్చే సరికి కులాలు మతాల ఆధారంగా చట్టాలు ఉండాలంటారు. బిసిలకు వేరు...ఎస్పీలకు వేరు..మైనార్టీలకు వేరు..ఇలా అనేక రకాల చట్టాలు ఉండాలని కోరుకుంటున్న రాజకీయ నేతలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పెరుగుతోంది. ప్రజలంతా ఒకే విధమైన చట్టానికి కట్టుబడి ఉండాల్సిందే. కులాలు, మతాల వారీగా చట్టాలను అమలు చేయడం కుదరదని గుర్తించాలి. ఒకేదేశం..ఒకే చట్టం నినాదం చట్టంగా మారితేనే..దేశంలో ఐక్యత సాధిస్తాం. ఇంతకాలం ఇలా నినదించిన బిజెపి ఇప్పుడు తన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో కులరహిత సమాజం కోసం ముందుకు సాగాలి. నిజానికి కుల, మతాచారాలు వేరు. చట్టాలు వేరు. ఒకరి ఆచారాలను మరొకరు గౌరవించాల్సిందే. ఎవరి అంతర్గత ఆచారాలను కూడా విమర్శించడం లేదా తక్కువ చేయడం సరికాదు. దానికీ చట్టాలకి తేడా ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఎలా ఉంటుందో కేంద్ర ప్రభుత్వం ఒక ముసాయిదా చట్టాన్ని రూపొందించాలి. ప్రపంచంలో అనుసరిస్తున్న విధానాలు పరిశీలించాలి. రాజకీయాలతో సంబంధం లేకుండా కఠినంగా ముందుకు సాగాలి. దొంగతనాలు, దోపిడీలు, పెళ్లిళ్లు, విడాకులు వంటి విషయాల్లో చట్టాలు మానవులందరికీ ఒకే రకంగా ఉండాలి. కులానికో, మతానికో పద్దతి అంటూ ఉండరాదు. దీనిపై ప్రజల్లో కూడా చర్చ చేయించాలి. చర్చకు పెడితే ఇప్పటివరకు ఉన్న అనేక అపోహలు తొలగిపోతాయి. మోడీ సర్కార్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి గురించి చెబుతున్నా నేటికీ దానిని చట్టరూపంలోకి తీసుకురాలేదు. రాజ్యాంగబద్ధమైన నిర్ణయం ఇప్పటికీ తీసుకో లేదు. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లింలు లేదా ఇతర మతం వారెవరైనా గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అసవరం కూడా లేదు. మానవులుగా మన హక్కులకు భంగం కలగ కుండా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనగానే ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారని రాజకీయ పార్టీలు చేస్తున్న విమర్శలు లేదా ఆరోపణలను ప్రజలే తిప్పి కొట్టాలి. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్న రాజకీయ పార్టీల తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే మతప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. ఇంకా కులాలు, ప్రాంతాలుగా, మతాలుగా దేశాన్ని విభజించాలన్న భావన నుంచి బయటపడాలి. ప్రజలంతా ఒక్కటిగా చట్టానికి లోబడే వ్యవహారాల్లో కులమతాలకు ప్రాధాన్యం ఉండరాదు. ఏ మతానికి చెందిన వారయినా ఇతర మతాల వారితో సఖ్యంగా ఉండాల్సిందే. పరస్పరం గౌరవించు కోవాల్సిందే. కులం,మతంపట్టింపులు లేనివారు కూడా దీనిని బలంగా నమ్ముతున్నారు. దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు వేరు. ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడం వేరు. ప్రజల ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వారికి ప్రభుత్వ పథకాలు అందాల్సిందే. కులాల వారీగా పథకాలు అన్నది సరికాదు. ఆర్థిక వెనకబాటు కారణంగా ఏ కులమైనా..ఏ మతమైనా లబ్ది పొందాల్సిందే. ఉమ్మడి చట్టం లేకుంటే రానురాను ఇంకా కులాలు, మతాల వారిగా చట్టాలు కావాలని కోరేవారి డిమాండ్ పెరుగుతుంది. ఇది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. మేం ఫలాన మతం లేదా కులాల వారం కనుక..మాకు ఇన్ని ఓట్లు ఉన్నాయి కనుక మాకు చట్టం వేరుగా ఉండాలన్న డిమాండ్ వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. హిందూమతంలోనే కులాల వారీ భిన్న ఆచారాలు,భిన్న వ్యవహారాలు ఉన్నాయి. వీరిని వర్గాలుగా గుర్తించి ప్రత్యేక చట్టాలను రూపొందించలేదం. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే అదేదో ముస్లింలకు సంబంధించిందని ఇప్పటికీ గోల చేస్తున్నారు. అక్కడి కొన్ని పార్టీలు ఇంకా 370 పునరుద్ధరణ జరగాలని కోరుకుంటున్నాయి. వారికి ప్రజల బాధలు పట్టవని గుర్తించాలి. దేశంలో ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక చట్టాలు ఉంటే ఎంతటి అనర్థాలకు దారితీస్తుందో కశ్మీర్ పాఠాలు చెబుతాయి. దేశం నుంచి విడివడ్డ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హిందువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వేరుగా చెప్పనక్కర లేదు. ఒక కులానికి చెందిన వారు మరో కులం, మతానికి చెందిన వారిని వివాహం చేసుకో కూడదని తీర్మానాలు చేస్తున్న పంచాయత్‌లు సాగుతూనే ఉన్నాయి. పరువు హత్యలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ సమ్మతమా అన్నది ఆలోచన చేయాలి. ఒకప్పటి సతీసహగమనాన్ని తన్ని తరిమేసాం. అంటరానితనాన్ని రూపుమాపుకున్నాం. అస్పృశ్యతను రూపుమాపుకున్నాం. ప్రపంచంలో మార్పులు వస్తున్నాయి. ఏకధృవ ప్రపంచం ఏర్పడ్డది. ఇలాంటి సందర్భంలో ప్రజలంతా ఒక్కటే అన్న భావన వచ్చింది. అయినా ఇంకా ఎవరికి వారు తమ కులాన్ని, మతాన్ని రాజకీయ అవసరాల కోసం మార్చాలని చూస్తున్న తీరు ఉపేక్షించ రాదు. అందుకే చట్టాలు పటిష్టంగా ఉండాలి. కఠినంగా వాటిని అమలు చేస్తూ ఉండాలి. ఇప్పటికే రాష్ట్రాల వారీగా చట్టాలు ఉన్నాయి. వీటినీ సమీక్షించాలి. దేశవ్యాప్తంగా ఒకే చట్టం ఉండాలి. ప్రజలను ఒక్కటి చేసేలా చట్టాలు ఉండాలి. రాష్ట్రాలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేయడం, బుజ్జగింపు చర్యలు తీసుకోవడం సరికాదు. ఈ అసమానతలు తొలగాలి.ఇలాంటి స్థితిలో అందరూ సమానమే, ఒకటే అనే భావనను అంగీకరించాల్సిందే. అప్పుడే దేశం ఒక్కటిగా ఉంటుంది. ఉమ్మడి పౌరస్మృతి మాత్రమే దీనికి పరిష్కారం చూపగలదు. దీనికోసం ఇంకా కాలయాపనచేయడం సరికాదు. రాజకీయ పార్టీల అభిప్రాయాల ను తీసుకుంటూనే..దేశహితం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగాలి. ఎన్‌డి కూటమి నేతలే ఇందుకు అడుగు వేయాలి. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ స్ఫూర్తి మరింత ఆదర్శం కాగలదు. దేశాన్ని కట్టిపడేసి భారత్ ఒక్కటే అన్న భావనను తీసుకుని రావాలి.

## రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా ?

**మొదటిపేజీ తరువాయి..**

పార్టీ అధినేతగా కొనసాగాలంటూ పార్టీలోని అగ్రనాయకత్వం జేపీ నడ్డాకు సూచించినట్లు సమాచారం.అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరొకరికి నియమించే అవకాశముంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ నుంచి జేపీ నడ్డా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ కేబినెట్‌లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా



బాధ్యతలు చేపట్టారు. మోదీ తొలి కేబినెట్‌లో సైతం ఆయన ఇదే శాఖను నిర్వహించారు. ఇక 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు జేపీ నడ్డాకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం విధితమే.

# బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ షాక్

**మొదటిపేజీ తరువాయి..**

బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు, ఓవైపు కేసీఆర్ కు ఇప్పటికే ఈడి నోటీసులు జారీ చేశారని ప్రచారం. ఇంతలోని ఆ పార్టీకి భారీ షాక్ తగులుతుందేమోనని బిఆర్ఎస్ కార్యకర్తలు వాపోతున్నారు. ఒకవేళ పోచారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటే పెద్ద పదవి లభిస్తుందనే చర్చలు కూడా కార్యకర్తల్లో ప్రజలలో సందిగ్ధం నెలకొంటుంది.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అప్పటి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోచారం కీలక మంత్రి పదవిని చేజిక్కించుకున్నారు. అదేవిధంగా గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా కూడా పనిచేసిన అనుభవం కూడా ఉంది. అంతేగాక టిఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక నేతగా పేరుపొంది స్పీకర్ గా బరువు బాధ్యతలు కూడా చేపట్టిన అనుభవం పోచారం శ్రీనివాస్ రెడ్డికి దక్కింది. ఇదే అదునుగా పోచారం కాంగ్రెస్ లోకి వస్తే పార్టీలో రాజకీయ మార్పులు పూర్తిగా మారే అవకాశాలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పోచారం కు ప్రతి నాయకుడు తన అనుచర గలతో ఆకట్టుకున్న అవకాశాలు కూడా ఉన్నాయి.

మొదటగా కాంగ్రెస్ నుంచే రాజకీయ అరంగేట్రం..!

1969 తెలంగాణ ఉద్యమం లో పాల్గొని జైలుకు వెళ్లిన పోచారం, ఇంజనీరింగ్ విద్య ను మధ్య లో ఆపేసి సుమారు 1977లో కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ అరంగేట్రం చేశారు. ఆ తర్వాత టిడిపి లో చేరి దేశాయిపేట్ సొసైటీ చైర్మన్ గా, డీసీసీబీ చైర్మన్ గా,1994లో ఎమ్మెల్యే గా గెలుపొందారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి గా పనిచేసిన అనుభవం. 1999లో ఎమ్మెల్యే గా గెలుపొంది. మరోసారి మంత్రి గా పనిచేశారు. 2004లో ఎమ్మెల్యే గా ఓడిపోయి, వెనుతిరగక 2009లో గెలుపొంది, టీడీపీ కి రాజీనామా చేసి కేసీఆర్ సమక్షంలో టీఆరెస్ ఇప్పటి బిఆర్ఎస్ లో చేరి 2011 ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఘనుడు.

2014లో ఎమ్మెల్యే గా గెలిచి..!

తెలంగాణ రాష్ట్ర మొదటి వ్యవసాయ మంత్రి గా పనిచేశారు. 2018లో గెలుపొంది.అసెంబ్లీ స్పీకర్ గా 2023 వరకు పని పనిచేసిన అనుభవం. 2023లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే గా మళ్లీ గెలుపును పొందారు. పోచారం ప్రస్తుతం కాంగ్రెస్ లో చేరితే మళ్ళీ మంత్రి పదవి లభించే అవకాశాలు ఉన్నాయా అని పలువురు రాజకీయవేత్తలు, ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..? ఇక్కడ కాంగ్రెస్ ఇంచార్జి గా ఉన్న ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం అయోమయంలో సందిగ్ధంలో ఉన్నట్టు సమాచారం. కాంసెన్సీ పగ్గాలు చేపట్టిన ఏనుగు రవీందర్ రెడ్డి కి భారీ చేయి అందే విధంగా రాజకీయ సమీకరణాలు జరిగే అవకాశాలు కచ్చితంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు మేధావులు భావిస్తున్నారు. ఇదే జరిగితే



భవిష్యత్తులో ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరగాలం, అతని కార్యకర్తల దళం, ఏనుగురేందర్ రెడ్డి పరిస్థితి ఏమిటి..? ఆయనకు తీరని లోటు కచ్చితంగా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని పలువురి అభిప్రాయం. అంతేగాక పోచారం చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే కాంగ్రెస్ అధిష్టానం ముఖ్య నాయకుల అభిప్రాయం, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలో మరింత బలపడుతుందనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడం గమనార్హం..?

భాస్కర్‌రెడ్డి కోసం పార్టీ మారక తప్పలేదు...?

కేసీఆర్ కు పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేతివ్వక తప్పలేదు.?రిటైర్‌మెంట్ పాలిటిక్స్‌లో తనయుడికి రాజకీయంగా బలం చేకూరి ఎందుకు గత ఎన్నికలలో



జరిగిన అనుమానాల పై ఆలోచించి ఉండవచ్చు అని పోచారం. తెలంగాణ పార్టీ అధినేత కెసిఆర్ పోచారాన్ని తెలంగాణ భీముడు అని ముద్దుగా పిలుచుకునేవాడు. ఆ భీముడు ఇప్పుడు కేసీఆర్ కు మాట తప్పిన పని తప్పలేదు?కేసీఆర్ పరిస్తితి మునిగినకపై తాటికా పడినట్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఆ పార్టీకి తీరని లోటు .

పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్నాయి. ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ అనుచరులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. పోచారం దిష్టిబొమ్మల దహనాలు కొన్ని ప్రాంతాలలో చేశారని ప్రచారం.? ఒకవేళ కాంగ్రెస్ పార్టీలో చేరితే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎవరినీ ఎదగనీయకుండా.? అతని తనయుడి ఆగడాలు, అవినీతి అంతా ఇంతా కాదని దుమ్మెత్తి వస్తున్నట్లు సమాచారం. కానీ చివరకు పార్టీ అధిష్టానం పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తెరలాంటి అవకాశం లభించిందని ప్రచారం. పోచారానికి ఇప్పటి పరిస్థితులలో ప్రచారం జరిగినట్టుగా మంత్రి పదవి ఏమీ ఉండదు. కీలకమైన పదవి కూడా తాత్కాలికమే..? ప్రస్తుతానికి పార్టీలో చేరడమే ఎవరికీ ఇష్టం లేదు.? ఎందుకో మరి కాంగ్రెస్ శ్రేణుల్లో అంతా తాపత్రయం? అలాంటప్పుడు పిలిచి మరీ పదవి ఇస్తాము అంటే ఇది పార్టీకి మరింత నష్టమే చేకూరుస్తుందని సంకేతం. పోచారం పార్టీలో చేరితే తనయుడు రాబోయే భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ ఆశ చూపారని పలువురు ప్రచారం చేస్తున్నారు. ఇది ఎంతవరకు నిజం వేచి చూడాల్సిందే.

భాస్కర్‌రెడ్డికి ఎమ్మెల్యే కావాలనేది..?

భాస్కర్ రెడ్డికి ఎమ్మెల్యే కావాలని ఆశ..? పోచారం రాజకీయ విలువలకు విలువలు ఇచ్చిన అధిష్టానం రాజకీయ అరంగేట్రంలో భాస్కర్ రెడ్డి చివరకు గాలి వానల చివరి దశలో ఏ పార్టీలో చేరుతారు.? శ్రీనివాస్ రెడ్డి అనుచరగలం, భవిష్యత్తులో రాజకీయాలలో విసుగు పుట్టే విధంగా ఉంటుంది. ఏది ఏమైనా చివరి దశలో కొడుకు ఎమ్మెల్యేగా గెలుపొందడమే ముఖ్య ఉద్దేశమని పలు పార్టీ వర్గాలు, రాజకీయ విశ్లేషకులు, రాజకీయ అనుచరులు, సీనియర్ కార్యకర్తలు ఆ నియోజకవర్గంలో గుసగుసలు కొనసాగుతున్నాయి.

## రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

**మొదటిపేజీ తరువాయి..**

కృతివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. భారత్ పొరుగునున్న దేశాల్లో నమ్మకమైన కీలక భాగస్వామి దేశం బంగ్లాదేశ్ అని ఆయన ఈ



సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్తగా ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. దేశానికి వస్తున్న ద్వైపాక్షిక దేశం బంగ్లాదేశ్ అని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రాష్ట్రపతి దౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోదీతో బంగ్లా ప్రధాని హసీనా సమాశమవనున్నారు. మరోవైపు జూన్ 9వ తేదీ ప్రధాని మోదీతోపాటు ఆయన కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారిలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా కూడా ఉన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా భేటీ అయిన విషయం విధితమే.

# రుణమాఫీపై వీడిన సందిగ్ధత



**మొదటిపేజీ తరువాయి..**

అర్హులు ఎవరు? ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న



రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ట్యాక్స్ చెల్లింపు దారులు రైతు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు. ఇప్పటికే అధికారులు మహారాష్ట్ర, రాజస్థాన్ వెళ్లి అక్కడ అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు అధికారులు. ఈ కేబినెట్ మొత్తం రైతులకు సంబంధించిన ప్రయోజనాలపైనే ఎక్కువగా చర్చించారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ.. ఏదైనా మాట చెబితే అది శిలా శాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం.. కమిట్ మెంట్. 2022 మే 6 వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. మొదటిసారి రూ.16వేల కోట్లు, రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసింది. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబరు 12 నుంచి మొదలు పెట్టి.. 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంది. ఐదేళ్ల మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. రుణమాఫీ విధివిధానలను జివోలో తెలియచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని అన్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తుందని అన్నారు. జులై 15లోపు ఉప సంఘం నివేదిక ఇస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తాం. రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లు అవసరమని అంచనా వేశాం. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలను ఇకపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. అయితే, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కని ఊరట

**మొదటిపేజీ తరువాయి..**

చేయడంతో వ్యవహారం హైకోర్టుకు చేరింది. కిందికోర్టు ఇచ్చిన బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. దీంతో ఇద్దరికీ బెయిల్ కష్టాలు ప్పడం లేదు. ఈ క్రమంలో సీబీఐ ప్రత్యేక కోర్టులో బీఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఎదురుదెబ్బ తగిలింది. లిక్కర్ పాలసీ పై సీబీఐ దాఖలు చేసిన కేసులో కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. జులై 7వరకు కస్టడీ పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆమె జ్యుడిషియల్ కస్టడీలోభాగంగా న్యూఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నారు. ఆ తర్వాత ఇదే కేసులో ఆమెను సీబీఐ సైతం విచారించి అరెస్టు చూపించింది. మరోవైపు ఇదే కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేసింది కానీ.. ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. కవిత బెయిల్ కోసం ఆమె తరపు న్యాయవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం మధ్యంతర బెయిల్ కూడా దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీ న్యాయ విభాగం కూడా శ్రమిస్తోంది. ఇటీవల కవిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ.. ఆమెకు బెయిల్ లభించలేదు. తనను అక్రమంగా అరెస్టు చేశారని.. ఇది మనీలాండరింగ్ కేసు కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసని అప్పట్లో కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఇప్పుడు ఆమె కస్టడీని కూడా కోర్టు పొడిగిస్తూ వస్తోంది. ఈ కేసులో కవితే ప్రధాన నిందితురాలని, ఆమెకు బెయిల్ వస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ వాదిస్తూ వస్తోంది. కాగా.. ఈమేరకు ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. కాగా.. ఈ కేసులో 100 కోట్ల ముడుపులు చేతులు మారాయని.. అందులో కీలక సూత్రధారి, పాత్రధారి కవితేనంటూ ఈడీ, సీబీఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు. చార్జిషీట్లలోనూ ఇదే విషయం చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన వారు సుదీర్ఘ కాలంగా జైల్లో ఉంటున్నారు. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనష్ సిసోడియా అరెస్ట్ అయి ఏడాది దాటిపోయింది. కేజ్రీవాల్‌కు బెయిల్ లభించడం లేదు. ఆయన సీఎం పదవికి కూడా రాజీనామా చేయడం లేదు. అప్రూవర్లుగా మారిన ఇతర నిందితులు మాత్రం బెయిల్ తెచ్చుకున్నారు. ఇకపోతే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు గురువారం ఢిల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మరికొన్ని గంటల్లో తీహార్ జైలు నుంచి విడుదలవుతారన్న సమయంలో హైకోర్టు రూపంలో మరో షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. అత్యవసరంగా విచారించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
NOTICE INVITING e-TENDER
(through http://ireps.gov.in)
PUB/0577

భారత రాష్ట్రపతి తరపున Dy.CEE/GS/SC, సికింద్రాబాద్ సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **NIT No.:** CE_29_GSU ELEC_02_2024-25 **టెండర్ నం.:** CE_29_GSU_ELEC_02_2024-25 Dt.19.06.2024 **పని పేరు:** 1) SC డివిజన్‌లోని సుల్తానాబాద్ STBD యార్డ్ అప్‌గ్రేడేషన్-రోడ్డు నెం.3, 4 విస్తరణ మరియు నిజామాబాద్ చివర రోడ్డు నెం.2 మరియు 3 మధ్య క్రాస్ ఓవర్ కనెక్షన్. 2) SC డివిజన్‌లోని పెద్దపల్లి నిజామాబాద్ సెక్షన్‌లోని నూకపల్లి మల్లియాల్ మరియు గంగాధర మధ్య పోడూరు కొత్త క్రాసింగ్ స్టేషన్ ఏర్పాటు. 3) సుల్తానాబాద్: యార్డ్ అప్‌గ్రేడేషన్-రోడ్డు నెం. 3, 4 మరియు పెద్దపల్లి నిజామాబాద్ సెక్షన్‌లో నిజామాబాద్ చివరలో రోడ్డు నెం.2 మరియు రోడ్.3 మధ్య క్రాస్ ఓవర్ కనెక్షన్ - ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. 4) పెద్దపల్లి-నిజామాబాద్ సెక్షన్‌లో నూకపల్లి మల్లియాల్ మరియు గంగాధర మధ్య పోడూరు కొత్త క్రాసింగ్ స్టేషన్ ఏర్పాటు-విద్యుత్ ఏర్పాట్లు. **టెండర్ ధర:** రూ. 48755804.30/- **పూర్తిచేయుకాలం:** 9 నెలలు **ముగింపు తేదీ:** 11.07.24 15:00 గంటలకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in లాగిన్ చేయండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు ఏవీ పరిగణించబడవు.
3) కాబోయే టెండర్లందరూ ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే EMD ఖర్చును చెల్లించాలని అభ్యర్థించారు.
4) కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్లతో పాటు సమర్పించాలి.
5) టెండర్ నమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరర్ చూడాలి.

A0739
**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గతి శక్తి, సికింద్రాబాద్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి

తెలంగాణ ప్రభుత్వం
**జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము**
జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, మెట్టుగడ్డ: మహబూబ్‌నగర్
**పత్రికా ప్రకటన**

ఈ క్రింది ఫోటోలో కనబర్చిన బాలికలు/బాలురు శిశుగృహ మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ నందు సంరక్షించబడుచున్నారు.

పైన కరబర్చిన బాలికలు/బాలురు యొక్క సహజ తల్లిదండ్రులు ఎవరైనా ఉన్నచో తగిన రుజువు పత్రాలతో, ఈ ప్రకటన వెలువడిన (30) రోజులల లోపల జిల్లా సంక్షేమ అధికారి DWCD & SCW Departmen మెట్టుగడ్డ, మహబూబ్‌నగర్ వారిని సంప్రదించి వారి వాలికలు/బాలురని వారు పొందగలరు, లేనియెడల ఆ బాలికలు/బాలురు వదిలి వేయబడిన బాలికలు/బాలురుగా ప్రకటించి ప్రభుత్వ నిబంధనల మేరకు దత్తత ఇవ్వబడును.



Manoj (మనోజ్) | Akshay Kumar (అక్షయ్ కుమార్) | Sana (సన)

తేది: 12/06/2023, స్థలం: మహబూబ్‌నగర్
DIPR R.O. No. : 135-DP/CL/ADVT/1/2024-25, Date: 20-06-2024

సం/- జిల్లా సంక్షేమ అధికారి
జిల్లా మహిళ, శిశు, వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, మహబూబ్‌నగర్

**CHANGE OF NAME**

I, DEVASI VISHNU KUMAR S/O DEVASI BALARAM (Old name) born on 27-07-2000 at Kumharo ki Dhani hereby changing my name and henceforth in future I would be known as DEVASI VISHNU S/O DEVASI BALARAM (New Name) R/o H.No. 4-4-342 Bhuktapur, Adilabad-504001, Telangana.

DECLARANT.
DEVASI VISHNU
S/O DEVASI BALARAM

Place: Adilabad
Date: 21-06-2024

## పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి: మండలంలోని 9 మైల్ తండా పరిధిలోని పత్తి పంటలను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 నుండి 75 శాతం వర్షపాతం నమోదైన తర్వాత 15 నుంచి 20 సెంటీమీటర్ల లోతు తడిసిన తరువాత రైతులు వర్షా ఆధారితమైన పత్తి పంట, లేదా మొదలైన పంట విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. పత్తి మొక్కలు ఎర్రబడితే మెగ్నీషియం సల్ఫేట్ ను పిచికారీ చేయాలన్నారు పత్తిలో ఎండు తేగులు గమనించి దాని నివారణకు ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సిరైడ్ ఐదు గ్రాముల ట్రైకోడెర్మా పొడిని కలుపుకొని ఆ ద్రావణాన్ని మొక్కల మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్నపూర్ణ, మండల అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:
యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు పిడిఎం కోర్టు ఆవరణంలో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు






ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ యోగ అనేది వ్యాయామ పద్ధతి కాదని, యోగా మనిషి తాను చేరుకోగల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానమని పేర్కొన్నారు. యోగా అంటే ఐక్యం అని అర్థమని, మీరు అన్నిటితో ఐక్యమైతే అదే యోగా అని సమాజంలో వివిధ రకాల వ్యక్తులతో సామరస్యం కలిగి సమన్వయ సహకారాలతో ఉంటారని తెలిపారు. యోగా వల్ల స్ఫూర్తివంతమైన ఆలోచనలు కలిగి ఉండడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆధ్యాత్మిక మార్గాల్లో ఒకటైన యోగా చేరవలసిన గమ్యం వైపు సక్రమంగా అడుగులు వేసేలా తీర్చిదిద్దుతుందని వివరించారు. మనసుకు సుస్థిరత్వాన్ని కలిగించి ఖచ్చితమైన మార్గ సంకేతాలతో నిర్దిష్టమైన లక్ష్యాన్ని చేరుకునేలా యోగా మలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవి కుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమా మహేశ్వర రావు, జాయింట్ సెక్రటరీగా కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పిరమిడ్ వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ చంద్ర స్వామి వారి ఆల యాన్ని ద ర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ..

భద్రాచలం,జూన్ 21, ప్రజాజ్యోతి :
భద్రాచలం నుండి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కుటుంబ సభ్యులతో



కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకులు సాయిబాబా, అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి, స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డి ఈ రవీందర్రావు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

### బీజేపీ మండల అధ్యక్షులు రామారావు..

తల్లాడ, జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):
నిరంతరం యోగ చేయడం ద్వారానే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు సూచించారు. శుక్రవారం యోగ డే సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో యోగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు చేసి ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లానాగులు, గాదె కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పదంలో కాకర్లపల్లి సొసైటీ

### రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం
### అత్యధిక క్రాప్ లోన్ రైతులకు ఇవ్వటమే ప్రధాన లక్ష్యం
### సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరి శ్రీరాం ప్రసాద్

ఆయన ఒక రైతు బిడ్డ... రైతులకు ఏదో చేయాలని తపన... రైతు బాగుంటేనే సమాజం, దేశం ఆర్థిక స్థితి బావుంటుంది అని ఆయన ఆలోచన... అదే ప్రకారం కాకర్లపల్లి





,రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడిగా 16:02 : 2020 బాధ్యతలు చేపట్టినాడు. ఆ రోజు నుంచి రైతులకు మంచి చేయాలనే తపనకు ముందుగా పాత గా ఉండే సొసైటీ కార్యాలయాన్ని 27 లక్షల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దాడు. సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రహరీ, 200 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం, ఆఫీస్ సుందరీకరణ డి సి ఓ స్పెషల్ పర్మిషన్ తోటి కార్యాలయాన్ని తీర్చిదిద్దాడు. కార్యాలయానికి వచ్చే రైతులు కూర్చోవడానికి అనుకూలంగా ఉండాలని, రైతుల సమస్యలు పూర్తిగా తీర్చే ఉద్దేశంతోనే కార్యాలయాన్ని అణువుగా పెంచారు.

**ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక దృష్టి..**

ఆరుగాలం రైతు పండించిన ధాన్యం అమ్ముకొని సకాలంలోనే డబ్బులు చేతికి వస్తే ఆనందం రైతుకు చెప్పలేనంతగా ఉంటుందని మూడు గ్రామాలకు చెందిన రైతులకు 4200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే, 62 కోట్లు నగదును, 600 మంది రైతుల ఖాతాలు నగదు జమ చేసిన ఘనత ఆయనకే దక్కింది. ఎప్పటికప్పుడు రైతులకు డబ్బులు పడ్డాయో లేదో ధాన్యం దిగుమతి అయిందో లేదో ఆఫీసు నుంచి జిల్లా అధికారుల వరకు పర్యవేక్షణ చేస్తూ ఉండేవారు. అంతేగాకుండా రైతులకు ఎరువులు లోటు లేకుండా గతంలో 2,3 రకాలు ఎరువులు మాత్రమే ఉండేవని రైతులు ప్రైవేట్ షాపులలో అధిక రేటుకుకొనుగోలు




చేసేవారని.. దానివల్ల రైతుకు నష్టం వాటిల్లుతుందని , ఆ ఉద్దేశంతోనే 9 రకాల ఎరువులను ఫాక్ట్,20:20,14:35,15:15బీ15



10:26 యూరియా వంటి ఎరువులను రైతులకు ఎంత కావాలంటే అంత నిండుగా గోదాంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పచ్చిరొట్ట విత్తనాలు 50% సబ్సిడీపై 80 టన్నులు తెప్పించి రైతులకి అందించారు. ఎప్పటినుంచో పెండింగ్ లో వున్న పాత బకాయిలు 20లక్షలు పైన బకాయిలు సైతం వసూలు చేసి సొసైటీ అభివృద్ధి చేయూత గా నిలిచారు.

**మృతి చెందిన కుటుంబాలకు అండగా..**

సొసైటీలో సభ్యులు వున్న వారికి ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి 225రూపాయలు తో ఇన్సూరెన్స్ కట్టించి 12మంది మృతి చెందగా వారి కుటుంబాలకు అండగా 50వేలు అందించి వారికి అండగా నిలిచారు.

**భవిష్యత్తు ప్రణాళిక..**

రైతులకు ఆర్థికంగా చేయూతనిస్తే రైతు






వ్యవసాయలో ముందుకెళ్తారని ఈ ఖరీఫ్ సీజన్లో 7 కోట్ల రుణాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నా మని, ఎటువంటి లోటు కాకుండా, రైతుకు అండగా ఉంటానని రైతు శ్రేయస్సు కోరుకుంటాను, రైతు కోసం కొత్త పథకాలు వస్తే కచ్చితంగా నేరుగా రైతులకు అందిస్తామన్నారు.

## బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పగించాలి

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:
తెలంగాణలోని శ్రావణ్ పల్లితో పాటు మిగిలిన బొగ్గు బ్లాక్ లను బేషరతుగా సింగరేణికి అప్పగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) బ్రాంచ్ కార్యదర్శి





యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా జెకె ఓసి, సిహెచ్పి, సెక్యూరిటి డిపార్ట్మెంట్ ల వద్ద బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బొగ్గు బ్లాక్ ల వేలం పాటని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు.

సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణిని ప్రైవేటికరించబోమని, ఆ ఆలోచన లేదని ప్రధానమంత్రి హోదాలో ప్రకటన చేసిన మోడీ ప్రభుత్వం నేడు జరగబోయే బొగ్గు గనుల వేలం పాటలో తెలంగాణలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను చేర్చడం దేనిని నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాలలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఇంతకుముందు ప్రైవేట్ వారికి కేటాయించిన సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్ లను కూడా సింగరేణికే కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి సింగరేణికి గనులు కేటాయించాలని లేఖ రాయాలని కోరారు. సింగరేణిలో 42 వేల మంది రెగ్యులర్, 22 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ప్రస్తుతం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని తెలిపారు. 2030 కల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయె ప్రమాదం ఉందని, అందుకు అదిగమించాలంటే నూతన గనుల అవష్యకత అవసరం ఉందన్నారు. నూతన గనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ప్రజలు, కార్మికుల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, జక్కుల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రావు, వాసం వెంకటేశ్వర్లు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి

### నిబంధనలు పేరుతో అర్హులను కుదింపు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం
### షరతులు లేకుండా కౌలు రైతులకు భరోసా ఇవ్వాలి.. రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు
### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా, తహశీల్దార్ కి వినతి

వైరా, జూన్ 21 ( ప్రజా జ్యోతి ):
బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని, షరతులు పెట్టి రైతులను రుణమాఫీ రైతు బోరసా లో కుదించే అలోచన రాష్ట్ర



ప్రభుత్వం విరమించుకోవాలని,కౌలు రైతులకు భరోసా గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు బ్యాంకు వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కౌలు రైతులకు భరోసా ఇస్తామని హామీ ఎలాంటి మినహాయింపు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఐటీ ప్లేయర్స్ రేషన్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం నిబంధనలు విధించి రైతుల కుదించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించుకోవాలని బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలి, బంగారం బ్యాంకు లో తాకట్టు పెట్టివ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు కూడా సంపూర్ణంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ యోజన నిబంధనలు రుణమాఫీలో రైతు భరోసా అమల్లో చేయాలని చూస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

కౌలు రైతులకు బాండు లేకుండానే గుర్తింపు కార్డులు జారీ చేసి రైతు భరోసా రైతు బీమా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు , మేడా శరబంధి,తోట నాగేశ్వరరావు,పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్ కె బాబు, ఇమ్మడి సుధీర్, కామినేని రవి చిత్తారు మురళి, గుమ్మా నరసింహారావు, తూము సుధాకర్, రోషన్,గట్టమ్మ, నాగరాజు, మైకెల్ తదితరులు పాల్గొన్నారు.

## అహంకారిత ప్రచారం చేస్తే ప్రజలే గుణపాఠం చెప్పారు..

### సీపీఎం నాయకులు మల్లెంపాటి, మాచర్ల భారతి ఎద్దేవా..

తల్లాడ, జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి, 400సీట్లు వస్తాయని అహంకారపూరిత ప్రచారం చేస్తే కేవలం పొత్తులతో గెలిచే దుర్భర పరిస్థితి బిజెపికి ఏర్పడిందని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మల్లంపాటి వీరభద్రరావు, మాచర్ల భారతి విమర్శించారు. శుక్రవారం తల్లాడలో జరిగిన పార్టీ శిక్షణ తరగతుల్లో వారు హాజరై మాట్లాడారు. దేశం కుల, మతాలకు అతీతంగా పేరు ప్రఖ్యాతులు గాంచినదని, కానీ ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటికి రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య మానవ సంబంధాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు వచ్చిన సీట్లను మరోసారి పునరాలోచించుకొని పరిపాలన సాగించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం పకీరమ్మ, పులి కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, సత్తెనపల్లి నరేష్, మస్తాన్, కళ్యాణం కృష్ణయ్య పాల్గొన్నారు.




## పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరం

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:
నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ



డానియల్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ జాతీయ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాల మేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు. నిట్ పరీక్ష రాసిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదల్లపల్లి అనసూయ, కౌన్సిలర్లు వార రవి, కొక్కు నాగేశ్వరావు, పత్తి స్వప్న, మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గాలిపల్లి స్వరూప, కమలమ్మ, హిమామ్, రాములు, వర్మ, యండి ఇబ్రహీమ్, సైదా మియా, తాళ్లపల్లి ఈశ్వర్ గౌడ్, చిన్న శీను, వెంకన్న, శంకర్ చౌదరి, శివ, గణేష్, వరలక్ష్మి, నిర్మల, బాధావత్ సరోజినీ, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

సత్తుపల్లి జూన్21 ప్రజా జ్యోతి ..ఆ. సి
రైతులకు వ్యవసాయ సీజన్ కావటంతో ఏరువాకను నాగలి పట్టి, పొలంతో ట్రాక్టర్ తో దున్ని వ్యవసాయాన్ని ప్రారంభించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ గురువారం మండల పరిధిలోని బేతుపల్లి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సోదరులందరూ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల పక్షపాతి అని రైతు సోదరులకు అన్ని విధాల సహకరిస్తామని,



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మన ప్రాంతం వాళ్ళు అవటం మన అదృష్టం అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తయి మన ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది అన్నారు. ఆగస్టు నెలలోపే రైతుల రైతుల రుణమాఫీ ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు నూతన ఆధునిక పద్ధతులు గ్రామాల్లో రైతులకు వివరించాలని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు ఎట్టి పరిస్థితిలోనూ అమ్మ వద్దని రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. భూ కబ్జాల విషయం లో ఎట్టి పరిస్థితులను ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ నరసింహారావు, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఈ ఓ ఆశాజ్యోతి కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసరావు గాదె చెన్నారావు కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కోలగట్ల చెన్నారావు దొడ్డా శ్రీనివాసరావు ఇమ్మనేని ప్రసాద్ వినుకొండ కృష్ణ ఆనంద్ మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు పామర్తి నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కట్టడికి పూర్తిస్థాయిలో చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆదేశాలు

ఖమ్మం క్రైమ్ జూన్ 21 ప్రజా జ్యోతి.
మాదకద్రవ్యాలు,గంజాయి సరఫరా, చట్ట వ్యతిరేక కార్యాకాలపాలు అడ్డుకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ గంజాయి కేసులపై పోలీసు యంత్రాంగంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేయడం ద్వారా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయగలమన్నారు.రైలు మార్గాలతో పాటు రోడ్డు రవాణా సదుపాయాలు ఉన్న సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించే ఆవకాశం వున్న గంజాయి అక్రమ రవాణాను స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ బృందాలు దృష్టి సారించాలని, సరఫరా మూలాలను కనిపెట్టి వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుల నుంచి విక్రయదారుల వరకు సరఫరా లింకుల పై పోలీసుల డేగ కన్ను ఉంచాలని సూచించారు. పనుల కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు, విద్యార్థులు, యువతను ఆసరాగా చేసుకున్న కొందరు గంజాయి స్మగ్లర్లు గంజాయి అందజేసేందుకు పాన్డబ్బాలను అడ్డాలుగా మార్చుకుంటున్నట్లు సమాచారం వుందని ఆయా అడ్డాలలో నిఘా పెట్టాలని ఆదేశించారు. గంజాయి మత్తుకు అలవాటైన యువత, కార్మికులు తమ స్నేహితులతో కలిసి పట్టణ శివారు ప్రాంతాల్లో దమ్ము కొట్టేందుకు సిద్ధపడుతున్నారని, పట్టణ శివార్లలో నిఘాపెంచి గంజాయి దమ్ముకొడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల్లోకి ఈ విష సంస్కృతి విస్తరిస్తే ఒక విద్యార్థిని చూసి మరొకరు గంజాయికి అలవాటు పడిపోయ్యే ప్రమాదం వుంటుందని కాబట్టి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వుండాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి స్కూళ్లు, కాలేజీలు, పబ్లిక్ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో ఎస్పీ ఏసీపీ ప్రసన్న కుమార్ ,సిఐ స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

## నేడు రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 21 జూన్::à నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రామనగర్ కాలనీలో గల సీతారామ స్వామి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ పౌర్ణమి సందర్భంగా నేడు (శనివారం)ఉదయం 10: 30 నిమిషాలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజులు అయ్యంగార్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. వ్రతాలలో పాల్గొన్న వారికి గోత్రనామాలతో సంకల్పం చెప్పటం జరుగుతుందని,మధ్యాహ్నం ఒంటిగంటకు సామూహిక ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఇతర వివరాలకు 9440981253-9440075238 ల లో సంప్రదించాలని కోరారు.

## జమ్ములమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 21(ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణం 23వ వార్డులో గల జమ్ములమ్మ ఆలయాన్ని శుక్రవారం సందర్శించి జమ్మలమ్మ దేవతను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దర్శించుకున్నారు. పట్టణంలో ఎంతో ప్రత్యేక మహిమగల జమ్ములమ్మను మృగశిర కార్తె శుక్రవారం రోజున దర్శించుకుంటే సకల శుభాలు





కలుగుతాయని గ్రామ దేవతలను ఆరాధించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ భువనేశ్వరిశ్యాము, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు వెంకటేష్, సత్యనారాయణ, జంపన్న, భాష నాయక్, లక్ష్మీ రవి యాదవ్, పట్టణ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రగతిపాలనలో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 21 (ప్రజా జ్యోతి):
తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని సాధిస్తామని నమ్మి రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మహనీయులు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా రాజాపేట శివారులో గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి



ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేండ్ల పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రగతిపాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని అన్నారు. ఆయన చేసిన త్యాగాలను, స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన చివరిదశ పోరాటంలో ఆయన పాత్ర మరువలేనిదని ఆయన ఆశయాలు సాధించడానికి నేటి నాయకులు, యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి నాయకులు ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, గోవర్ధన్ చారి, వేంకటేశ్వర చారి, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ జమీల్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట్ శ్రీను, పునగాంటి సురేష్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహన్ చారి, రమేష్ చారి, చాణక్య చారి, మోనేష్ చారి, బ్రహ్మ చారి, మల్లికార్జున చారి, నారాయణ్ దాస్ పవన్, కపిలవాయి ప్రసాద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## శరీరానికి యోగా చాలా అవసరం

యోగా చేసి ఆయుష్షును పెంచుకోవాలి :జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్: శరీరానికి యోగ ఎంతో అవసరమని,యోగా చేసి ఆయుష్షును పెంచుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు.ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో 200 మంది పోలీస్ సిబ్బందితో యోగ డే నిర్వహించారు.యోగ ఫిట్నెస్ కోసమే కాదని యోగా వల్ల శారీరకంగా, మానసికంగా బోలెడు లాభాలు ఉన్నాయని, అందులో ప్రధానంగా శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి దీన్ని అభ్యసిస్తూ వస్తున్నారని అందుకనే ఇది ప్రపంచ దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందుతుందని మరి ఇలాంటి యోగాను రోజు వారి వ్యాయామంలో భాగంగా చేసుకోవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని భౌతిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఇందులో రకరకాల యోగాసనాలు అందుబాటులో ఉన్నాయని వీటితో పాటు శ్వాసకోశ సంబంధమైన ఆరోగ్యం కోసం రకరకాల ప్రణాయామాలు,బ్రీతింగ్ ఎక్సర్సైజులు ఇమిడి ఉన్నాయని,యోగ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని దీనివల్ల అకారణంగా మనం ఎదుటి వారిపై అసూయ కోపం, ద్వేషం లాంటి వాటిని మనసులో నింపుకోకుండా ఉంటామని దీంతో మనకు మనమే చాలా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్,ఏఆర్ అడిషనల్ ఎస్పి టి. భరత్, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్,అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్, ఏ ఆర్ డిఎస్పీ చారితో పాటు సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి లో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

వనపర్తి టౌన్, జూన్ 21 (ప్రజా జ్యోతి):
యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అయిష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ.. సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజూ మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితం లో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారని అన్నారు. గర్భిణీలు యోగా చేయడం ద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెప్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని





ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువలన ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పారు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషనల్ కోచ్ మరియు వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుగుణ , ప్రెసిడెంట్ రాంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బనావత్ సంతోష్

నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 21
అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి క్రింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనుల పై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనులపై అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో కొండారెడ్డిపల్లి



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నివాసంలో అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మాట్లాడుతూ..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్ర రేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల ప్రతిపాదన పంపాలని అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండారెడ్డి పల్లి గ్రామంలో పశువైద్యశాల, బీసీ కమ్యూనిటీ హాల్, గ్రంథాలయ భవనం, గ్రామ పంచాయతీ భవనం ఆధునికరణ, ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి, మహిళ సంఘాల భవన నవీకరణ మరమ్మత్తులు, గ్రామంలో అధునాతన ఎల్ఈడి వీధి దీపాలు, రోడ్డు వెంట పాదాచారుల



ఫుట్పాత్ల నిర్మాణం, నూతన బస్టాండ్ నిర్మాణం, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు, రైతు వేదిక ఆధునికరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్ల నిర్మాణం, పాలసీతలీకరణ కేంద్రం, వంగూరు నుంచి జూపల్లి వరకు నూతన బీటీ రోడ్డు, కొండారెడ్డిపల్లి పాఠశాల నుండి 765 జాతీయ రహదారి వరకు బీటీ రోడ్, కొండారెడ్డిపల్లి నుండి జంగారెడ్డిపల్లి వరకు రోడ్ల నిర్మాణం, వంగూరు మండల అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ నూతన భవనం, కొండారెడ్డిపల్లి గ్రామం నుండి కెనాల్ వరకు11 కె.వి విద్యుత్ వైర్లను మార్చడం, నూతన 100 కె.వి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాట్లు, గ్రామంలో గృహాల మంజూరుకై అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, కెనాల్ మరమత్తు పనులు, వ్యవసాయ ఉత్పత్తులకు కావలసిన గోడౌన్ నిర్మాణం, కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టాల్సిన వివిధ శాఖల ద్వారా నిర్మాణాలకు కావలసిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి, జడ్పిటిసి కేవీయన్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీవి రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యోగ ఆసనాలతో రోగాలు మటుమాయం

యోగా ద్వారా భారతదేశ సంస్కృతి ప్రపంచానికి చాటింది

- యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 21
యోగ ఆసనాలతో అన్ని రకాల వ్యాధులకు మందు లభిస్తుందని యోగా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ బధావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా డిపార్ట్మెంట్ ఆయుష్ ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో యోగా సాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని





ప్రారంభించారు అనంతరం యోగా గురువు సూచనల మేరకు యోగ ఆసనాలు వేశారు. అనంతరం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యోగాను అధికారికంగా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. యోగ ఆసనాలు వేయడం ద్వారా ఒత్తిడికి లోను కాకుండా జీవితంలో చురుకుగా పనిచేయడం జరుగుతుందని. ప్రతి ఒక్కరు నిత్య ప్రక్రియగా యోగ ఆసనాలు వేస్తే వివిధ రోగాల బారిన పడకుండా సురక్షితంగా ఉంటామన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని శ్వాస వ్యాయమాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళన తగ్గించి వారిని నిరాశ నుండి బయటకు తీసుకురావడానికి యోగ ఎంతో గానో ఉపయోగపడుతుందన్నారు అదేవిధంగా యోగా ద్వారా భారత దేశ కీర్తిని సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని ఆయన వివరించారు. ఆయన వంట జాయింట్ కలెక్టర్ సీతారామారావు, వైద్య ఆరోగ్యశాఖ డిఎంహెచ్ డాక్టర్ సుధాకర్ లాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఆయుష్ వైద్యులు వివిధ శాఖల జిల్లా ఉన్నత అధికారులు తదితరులు ఉన్నారు.

## రానున్న స్థానిక ఎన్నికలలో కూడా స్పష్టమైన మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేల కృషి చేయాలి

– నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

రాజకీయ భవిష్యత్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయం

వనపర్తి టౌన్, జూన్ 21(ప్రజా జ్యోతి):
గత ప్రభుత్వం హయాంలో అన్యాక్రాంతమైన ప్రజా ఆస్తులను,





భూములను ప్రజలకే అంకితం చేస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచి తొలిసారి శుక్రవారం వనపర్తి నియోజకవర్గం కు విచ్చేసిన డాక్టర్ మల్లురవి కి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పట్టణంలోని మర్రికుంట రోడ్డు నుండీ స్వాగతం పలుకుతూ రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభ కు ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల్లో ప్రజలను ఎంత ప్రలోభపెట్టిన, తమపై నమ్మకముంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూడా ఇదేవిధనంగా స్పష్టమైన మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యా, వైద్యం, సాగునీరు, ఉపాధి రంగాలను ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. గత ప్రభుత్వం సామాన్య పౌరుల హక్కులను కాలరేసేలా ప్రజాస్వామ్యం పేరుతో ప్రజా ధనం, ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అనీ, ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికలో గెలిచిన 39 మంది ఎమ్మెల్యే లలో సుమారు 27 మంది ఎమ్మెల్యే లు ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముకంగా ఉన్నారన్నారు. రాజకీయ భవిష్యత్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం కాయమన్నారు. ప్రజాక్షేత్రం లో ప్రజాస్వామ్యం కు వ్యతిరేకంగా ఎటువంటి సిద్ధాంతం లేని నియంత్రుత్వ పరిపాలనను చోటుండదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పీసీసీ సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, బ్రహం, ఎంపీపీ కిచ్చా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను సన్మానించిన సోమనాద్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జూన్ 21:
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో,పోతరాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజ్. సోమనాద్రి తన ఆహ్వానం మేరకు,హైదరాబాద్ నుండి కళాకారుల బృందం రావడం జరిగింది. రెంచర్ల రాజేష్,రేలారే ప్రసాదు,టీవీ 5,మాస్ మల్లన్న కళాకారులకు పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది. అనంతరం విందు ఏర్పాటు చేసిన సోమనాద్రి విందు అయిపోయిన అనంతరం గద్వాల మరియు అల్లంపూర్ లో ఉన్నటువంటి పరిస్థితులను తెలుసుకున్న కళాకారులు వీరివెంట జి రవి,కె బీచుపల్లి,పోతురాజ్ అశోక్,ఈ తిమ్మప్ప గౌడు , కె,లక్ష్మన్న,పి పెద్ద సవరన్న, కె,కొండన్న,కె చిన్న ఈరన్న.బి ప్రతాప్.చిన్న సవరన్న,టి రామకృష్ణ, తదితరు పాల్గొన్నారు.



## న్యాయ సేవలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

లీగల్ సెల్ అథారిటీ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్21: నారాయణపేట జిల్లాలో న్యాయ సేవలపై రైతులందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ





సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఊట్కూరు మండలంలోని అమీన్ పూర్,సామనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో న్యాయ సేవలపై ఆయా గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ మాట్లాడుతూ... ప్రతీ రైతు ఒక వినియోగదారుడేనని తెలిపారు. విత్తనాలు, ఎరువులు,క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా వాటికి సంబంధించిన రసీదులను దుకాణదారులతో తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన వాటిలో ఏవి సరిగ్గా పనిచేయకపోయినా మండల వ్యవసాయ శాఖ అధికారికి రైతులు ఫిర్యాదు చేయాలని తెలిపారు. న్యాయ సహాయం పొందాలనుకునే రైతులు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి న్యాయ సేవలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీటీసీ శేఖర్ రెడ్డి,ఏ ఈ ఓ లు గణేష్ రెడ్డి,రజిత,పంచాయతీ కార్యదర్శి అశోక్ గౌడ్,పోలీసు అధికారి సురేందర్ గౌడ్,ఆయా గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరో బ్యాంకును మరో బస్టాండ్ ను ఏర్పాటు చెయ్యాలి

### ములుగు అసెంబ్లీ కో కన్వీనర్ బోడ నవీన్ నాయక్



**కొత్తగూడ జూన్ 21(ప్రజాజ్యోతి):** జాతీయ ST కమిషన్ సభ్యుడు జాటోత్.హుస్సేన్ నాయక్ ని కలిసి మండలం లోని పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం ఇచ్చిన బీజేపీ ములుగు అసెంబ్లీ కో కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ జాటోత్.హుస్సేన్ నాయక్ ని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి వారిని పూల మాల తో సత్కరించిన బోడ.నవీన్ నాయక్ అయన మాట్లాడుతూ కొత్తగూడ,గంగారం మండలం లోని పలు సమస్యలపై పత్రం అందజేశారు .అటవీ హక్కు పత్రం కలిగిన రైతులకు స్థానిక బ్యాంక్ లో వ్యవసాయ రుణాలు ఇవ్వాలని, కొత్తగూడ మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చెయ్యాలని, కొత్తగూడ మండలానికి అదనంగా మరో బ్యాంక్ ఏర్పాటు చెయ్యాలని, కొత్తగూడ మండలం లోని ప్రజల సౌకర్యం కై బస్టాండ్ ఏర్పాటు చెయ్యాలని మరి కొన్ని సమస్యల పరిష్కారానికై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు ఈ .సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో గూడూరు మాజీ ఎంపీపీ చెల్పూరి. వెంకన్న, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్. రాంబాబు నాయక్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్. మదన్ నాయక్,బీజేవైఎం కొత్తగూడ మండల ఉపాధ్యక్షుడు దండు. ప్రవీణ్, బీజేపీ గిరిజన మోర్చా మండల కార్యదర్శి భూక్య. సురేష్ నాయక్,బోడ. సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మండలం జూన్ 21 ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలం, ఊకల్ గ్రామంఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండ కర్ణాకర్ శుక్రవారం ఉదయం మరణించగా ఆయన పార్థివ. దేహాని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షుల ఈదులకంటి రవీందర్ రెడ్డిమండల నాయకులు ఉల్లేంగుల నర్సయ్య,సురేందర్ రెడ్డి, వల్లపు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు- బూడిద రవి, హరినాద్, పాల శ్రీను, డీజే శ్రీను,రావుల వెంకట రెడ్డ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం



**తొర్రూరు , జూన్ 21( ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపి కార్యకర్తలు యోగాసనాలు మరియు ద్యానం సాధన చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ మానవాళికి యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుంది అని తెలిపారు.ప్రతిరోజు యోగా సాధన చేయడం వల్ల శారీరిక శ్రమ తో పాటు ఏకాగ్రత పెరుగుతుంది అ ని,నిత్యం యోగ సాధన చేయడం ద్వారా మనిషి ఆరోగ్యాంగా ఉండటమే కాకుండా రక్తపోటు, మధుమేహం, హృద్రోగము, కిడ్నీలకు సంభందించిన రుగ్మతలు వంటి శారీరక మరియు మానసిక రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు .ప్రస్తుతం కేవలం భారత దేశం లోనే కాదు ప్రపంచ దేశాలు యోగసాధన చేస్తున్నాయన్నారు. యోగ అనేది ఒక శారీరక వ్యాయామం మాత్రమే కాదు ప్రాచీన భారతీయుల మహా జ్ఞానకి నిదర్శనం. ఈరోజు ప్రపంచానికి యోగని పరిచయం చేసి ప్రపంచ దేశాల తో యోగాసనాలు వేయించిన ఘనత నరేంద్ర మోడీ గారిది, ఐక్యరాజ్య సమితి లో యోగా యొక్క విశిష్టత తెలియజేసి, అన్ని దేశాలను ఒప్పించి జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం గా ప్రకటించారు అని తెలిపారు.ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగసాధన చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు చలువాది సత్యనారాయణ,ఆర్.రాజకుమార్,సిహెచ్.విజయ్ కుమార్, గట్ల భరత్, గంధం రాజు, ప్రేమ్ కుమార్, భూక్యా నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణమైన ఆరోగ్యం

### -మొగుళ్ళపల్లి పంచాయతీ సెక్రెటరీ నరేష్

**మొగుళ్లపల్లి జూన్ 21ప్రజాజ్యోతి:** యోగాతోనే మానవులందరూ సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవిస్తారని, యోగా అనేది సర్వరోగ నివారిణి అని మొగుళ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ నరేష్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువులోని పూడిక తీత (అమృత సరోవర్ ప్రాజెక్టు) పని ప్రదేశంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో కలిసి ఆయన యోగాను చేసి, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ఉపాధి కూలీలకు వివరించారు.



# అరుంధతి రాయ్‌పై ఉపా కేసులు ఎత్తి వేయాలి

* నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి
* సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్రకమిటీ



**కొత్తగూడ జూన్ 21(ప్రజాజ్యోతి ):** కొత్తగూడ మండలం లో సమావేశం లో మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన చంద్రన్న మాట్లాడుతూ రచయిత్రీ అరుంధతి రాయ్ పై, ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్ ల పైన పెట్టిన అన్ లా ఫుల్ ప్రివెంటివ్ యాక్ట్ (ఉపా) పేరుతో ప్రాసిక్యూషన్ చేయడాన్ని నిలిపి వేయాలని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్‌కశ్మీర్ సమస్యపై 14 సం.రాల కిందట మాట్లాడిన దాన్ని తిరగదోడి ఆమేపై మోడీ-షాల ప్రభుత్వం అక్రమ ఉపా కేసును బనాయించి వేధించే చర్యలను మాను కోవాలని,మోడీ ప్రభుత్వం ప్రజాస్వామిక వాదులను, హక్కుల కోసం ఉద్యమించే వారి పైన హింసించే చర్యల ను నిలిపివేయాలని కోరింది.కాశ్మీర్ సమస్య భారత దేశంలో సుదీర్ఘకాలం కాశ్మీర్ జాతి హక్కులను కాపాడడానికి,స్వయంప్రతిపత్తికై జరిగిన పోరాటం.దానికి దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ సంపూర్ణ మద్దతు లభించింది.దేశంలో ప్రజల హక్కు లు హరించబడినప్పు డు దేశ పౌరులు, మేధా వులు,రచయితలు, కవులు,కళాకారులు ఉద్యమకారులు,పార్టీ లు స్పందించాయి. స్పందించి తమ గొంతు ను వినిపించడం, హక్కులు కాపాడాలని తెలపడం ప్రజాస్వామ్యంలో సహేతుకమైనది. మోడీ-షాల ప్రభుత్వం ప్రశ్నించే వారందరినీ ముఖ్యమంత్రి అయినా, మేధావులైనా జైళ్లలో పెట్టి హింసించడం అప్రజాస్వామికమైనది. దీనిని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలి.దేశంలో ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజ్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి. నీట్ ఎగ్జామ్ లో అక్రమా లకు, అవినీతికి పాల్పడి లక్షలాది విద్యార్థులను వారి కుటుంబాలను, ఆందోళనకు గురి చేసిన వారిపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే చర్యల ను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలి.పేపర్ లీకేజీకి బాధ్యులైన వారితోనే విచారణ కమిటీ వేయడం హాస్యాస్పదం, అక్రమమైనది. దేశంలో హక్కుల రక్షణ గురించి, ప్రజాస్వామిక విలువలు కాపాడడం గురించి మాట్లాడితే వారు దేశ ద్రోహులవు తున్నారు.కానీ దేశంలోనే ఉంటూ దేశం లోనే అశేష ప్రజానీ కానికీ, వాళ్ల కుటుంబాల కూ, వారి పిల్లలకూ క్షోభ ను మిగిల్చిన వారిని రక్షించే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవ డం విచారకరమైనదని బావిస్తూ ఈ చర్యలకు పూనుకున్న వారిని వెంటనే శిక్షించాలని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ డిమాండ్ చేస్తున్న దని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ పాయం చిన చంద్రన్న, గడ్డం సదానం దం లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు కంగాల పాపయ్య పాల్గొన్నారు.

# అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ



భూర్కా వెంకటన్న ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర నాయకులు

**కొత్తగూడ21జూన్(ప్రజాజ్యోతి):** జూన్ 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కామ్రేడ్ పాలుడు కృష్ణ స్మారక భవనంలో జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బుర్కా వెంకటన్న మాట్లాడుతూ జూన్ 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా జనరల్ కౌన్సిల్ను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించి విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో రైతు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరను కేటాయించడంలో చట్టాలు చేసే దగ్గర గాని రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందించడంలో గాని ప్రభుత్వాలు తమ బాధ్యతను విస్మరించి మార్కెట్ వ్యవస్థను కొద్ది మంది వ్యాపార బడా పెట్టుబడిదారి చేతిలో ఉంచి వ్యవసాయ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరణ కార్పొరేట్కరణ చేస్తూ మల్టీనేషన్ కంపెనీలకు మద్దతుగా నిలుస్తున్న పాలకవర్గ పార్టీలను నిలదీయాలనివారు అన్నారు. ఈ సందర్భంగా నిత్యం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లాజనరల్ కౌన్సిల్ ను నిర్వహించుకుంటున్నది కావున ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జూన్ 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలోఅఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి. యాదగిరి. యుగేందర్, గట్టి. సురేందర్, ఈసం జెగ్గారావు, తాళ్లపెల్లి ప్రభాకర్, లక్ష్మి, వెంకన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



**రాయపర్తి మండలం జూన్ 21 ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రం లో శుక్రవారం రాయపర్తి మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ సిద్ధాంతకర్త జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాలం కోసం కృషి చేసిన ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి,నివాళులర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శి తెలంగాణ సిద్ధాంతకర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన జయశంకర్.ఆయన ఆలోచనలే అన్ని అడ్డంకుల ను దాటుకొని మలిదశ తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేసాయి .తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదనీ అన్నారు.తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండీ పోయే వ్యక్తి ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషిచేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్పబలం రాష్ట్ర సాధనకు కృషి చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనకు పదునుపెడుతూ రాష్ట్ర సాధనకు ఆయువు పట్టు అయిందన్నారు.ఆధునిక తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ ఈ యాదిమరవని మహనీయునిగా ప్రొఫెసర్ నిలిచిపోయారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షులు-జాటోత్ హమ్యా నాయక్మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిఅనుబంధ సంఘాల నాయకులు మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు- ఎండి అఫ్రోజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్

# జయశంకర్ సార్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు



**తొర్రూరు, జూన్ 21 ( ప్రజా జ్యోతి )** ఆచార్య జయశంకర్ సార్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్, సిరికొండ విక్రమ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ గా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంత కర్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నతుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ సార్ కు ఉన్న పరిజ్ఞానం ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చింది అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిది అన్నారు. జయశంకర్ సార్ జయంతి, వర్ధంతి లను ఘనంగా నిర్వహించడం, ఆయన సేవలను స్మరించుకోవడం ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య తాను వచ్చేంత వరకు ఆగకుండా కార్యక్రమం ఎలా ప్రారంభిస్తారని నిర్వహకులపై మండిపడటాన్ని, మున్సిపాలిటీ నుంచి బాధ్యతయుతంగా చేసే విగ్రహం పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేయడం, విగ్రహ గద్దె అలంకరణ పనులు తానే జేబులోంచి ఖర్చు పెట్టినట్లు మాట్లాడటం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినోద్ కుమార్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీష్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాము, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్, తంగళ్ళపల్లి సోమసత్తయ్యాచారి, గజ్జెల ఉపేంద్రాచారి, రాగి శ్రీనివాస్, కాసోజు శ్రీనివాస్, కుషాల్, నాయకులు శేఖర్, సంతోష్, ప్రవీణ్ యాదవ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ త్యాగాలు మరువలేనివి: చదువు అన్నారెడ్డి

**మొగుళ్లపల్లి జూన్ 21ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని సర్పంచ్ ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు..ముల్కలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి అన్నారు. నేడు జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. పదేళ్లపాటు కొనసాగిన బీఆర్ఎస్ ప్రగతి పాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉందని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ..నేటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసే దిశగా పాలన అందించిననాడే ఆయనకు మనం ఘన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు.



## బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన వెంకటేశ్వర స్వామి ఆలయం



**కేసముద్రం, జూన్ 21(ప్రజా జ్యోతి):** మండలంలోని అమీనాపురం గ్రామంలో బూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఈనెల 23 నుండి 25 వరకు సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు సర్వాంగ సుందరంగా ఆలయం సిద్ధమైంది ఈ మేరకు ఆలయం లో ధ్వజస్తంభంతో పాటు దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల వాహన సేవలకు వినియోగించే పల్లకిలను కొత్తగా తాపడం పనులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో విష్వక్సేన న పూజతో ప్రారంభమై ఆలయ సంప్రోక్షణ, మహా కుంభ ప్రతిష్ట, చక్రస్థానార్చన, హోమము, స్వామివారి కల్యాణోత్సవము, ద్వాదశ ఆరాధనలు, ఉద్వాసన,మహదాశీర్వచనము, ఋత్విక్ సన్మానములు ఉంటాయని దేవాలయ కమిటీ బాధ్యులు ఓలం మురళి, బచ్చు పరమేశ్వర్ ,కోయగూరి యాకుబ్ రెడ్డి తెలిపారు.

## కేసముద్రం ఎంపిఓపై చర్యలు తీసుకోవాలి

### సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్



**కేసముద్రం, జూన్ 21(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని విన్నవించు కోవడానికి వెళ్లిన గ్రామపంచాయితీ యూనియన్ మండల అధ్యక్షుడు పై దుర్భాషలాడిన కేసముద్రం మండల పంచాయితీ అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కేసముద్రం మండలంలోని పంచాయితీ కార్మికులు గత ఎనిమిది నెలలుగా వేతనం లేక ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేసముద్రం గ్రామపంచాయితీకి వచ్చిన మండల పంచాయితీ అధికారి (ఎంపిఓ)కి వేతనాల రాక పడుతున్న ఇబ్బందుల గురించి తెలియపరచడానికి వెళ్లిన యూనియన్ నాయకుడు జాటోత్ మంగిలాల్ ని దుర్భాషలాడి కించపరచడం, బయటికి వెళ్ళగొట్టడం దారుణమైన చర్యలని వీటిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కేసముద్రం ఎంపీఓపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల ఈ రోజు కేసమద్రంలో ప్రారంభమైన ఉద్యమం జిల్లా వ్యాప్త ఉద్యమంగా మారుతుందని వారు హెచ్చరించారు.

## తాహసిల్దార్ హామీతో దీక్షలు విరమించిన ఆదివాసులు



**వెంకటాపురం జూన్ 22 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 12వ రోజు చేరుకున్నాయి ఈ క్రమంలో వెంకటాపురం మండల తాహసిల్దార్ వరప్రసాద్, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ కలిసి కొమరం భీమ్ కాలని ఆదివాసీల నిరాహార దీక్షలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది.ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయిదొర మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్డు భూభాగంలో ప్రభుత్వ భూములపై ఆదివాసులకే హక్కు ఉందని ఆయన అన్నారు.ఐక్యరాజ్య సమితిలో 140 దేశాలు భూమిపై నీటిపై అడవిపై సర్వ హక్కులు ఆదివాసులకే ఉన్నాయని ఐక్యరాజ్య సమితి కోనేరు.రంగారావు కమిటీ సిఫార్సులు చెబుతున్నాయని,ఆ కమిటీ సిఫార్సులను అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. ప్రతాప్ కొమరం భీమ్ కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**కేసముద్రం, జూన్ 21 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ యోగా దినో త్సవ వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ యోగా అనేది సర్వ వ్యాధులకు నివారణ మంత్రం ఎలాంటి శారీరక కష్టపడకుండా యోగా సనాల ద్వారా ఆరో గ్యాన్ని సమతుల్యం చేసుకోవచ్చు అన్నారు. ప్రపం చంలోనే యోగాకు బ్రాండ్ అంబాసిడర్ గా భారత్ ఉందనే విషయా న్ని తెలియజేశారు. విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు వేయిస్తూ యోగ ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బి రాజు గారు మా ట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణను పెంపొదించుకోవాలని దానిని యోగా ద్వారా నెరవేర్చుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమార స్వామి, కృష్ణవేణి, యాదగిరి, శ్రీనివాస్ సదయ్యా, సురేష్, చందర్, శ్రీవిద్య సత్యనారాయణ, శ్రీనివాస్, నిజామియా పాల్గొన్నారు.

## యోగాతో ఒత్తిడి దూరం

జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పర్వీన్ కౌసర్

తుంగతుర్తి జూన్ 21 (ప్రజా జ్యోతి) యోగాతో ఒత్తిడి దూరమవుతుందని, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పర్వీన్ కౌసర్ అన్నారు. శుక్రవారం




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఏర్పడిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, కోర్టు సిబ్బంది కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆధునిక యుగంలో యోగా ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యం సాధించవచ్చని అన్నారు.ప్రతిఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలన్నారు. నిరంతరం యోగా సాధన ద్వారా మానసిక ఉల్లాసం, ఉత్సాహం, నూతన ఉత్తేజం లభిస్తాయని తద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు సుభాషిని, న్యాయవాది తాళ్లపల్లి సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సాధించాలి.

- తెలంగాణ జాతి పిత జయశంకర్ సార్ కు ఘన నివాళులు.
- విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి.

కోదాడ టౌన్ జూన్ 21 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పలువురు పేర్కొన్నారు . సూర్యాపేట జిల్లా కోదాడ బాలుర ఉన్నత



పాఠశాల ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గల చిత్రపటానికి నాయకులు డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయశంకర్ త్యాగంతోనే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ కోసం జయశంకర్ సార్ చేసిన కృషిని స్మరించారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు జయశంకర్ సార్ పేరు ప్రఖ్యాతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కందుల కోటేశ్వరరావు, రాయపూడి వెంకటనారాయణ, సూర్యనారాయణ, షఫీ, గంధం యాదగిరి, బాయ్ జాన్, బషీర్, వీరభద్ర చారి, రేవూరి సత్యనారాయణ,పంది తిరుపతయ, నరసింహ చారి, గురవారెడ్డి, అంజయ్య చారి, సీతారామ చారి, దేవచారి, తిరుపతి చారి సంఘ సేవాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా యోగా డే సెలబ్రేషన్స్

నిడమనూరు,జూన్21(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ప్రపంచ



యోగ దినోత్సవం సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ బెజవాడ గిరి వర ప్రసాద్ పాఠశాలలో అందరు విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించి వాటి వలన కలిగే ఉపయోగాలు తెలియజేశారు.ఈసందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ బెజవాడ గిరి వర ప్రసాద్ మాట్లాడుతూ యోగా సాధన వల్లన కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యం అని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థాపించే ముసాయిదా తీర్మానాన్ని భారతదేశం 2014 లో %ఖచీూ% లో ప్రతిపాదించిందని దీనికి రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయని. 2015 నుండి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలియజేశారు.

## శారీరక, మానసిక శ్రేయస్సును పెంచేవిశ్వసనీయ సాధనం"యోగా"

### మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత

హుజూర్ నగర్ జూన్ 21 (ప్రజా జ్యోతి) శారీరక మానసిక శ్రేయస్సును పెంచే విశ్వసనీయ సాధనం యోగా అని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి ఆవరణలో మండల వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఆరోగ్య కేంద్ర సిబ్బంది గర్భిణీలకు, రోగులకు, ప్రజలకు యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిహెచ్ సి లింగగిరి లో మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా మానసిక శారీరక రుగ్మతలను ఎన్నో జయించవచ్చని అన్నారు.ఈ సంవత్సరం యోగ దినోత్సవ లక్ష్యం దేశంలోని మహిళలకు అంకితం చేయబడిందని అంతర్జాతీయ యోగా దినోత్సవం 2024 మహిళా సాధికారత కోసం యోగా అనే థీమ్ ద్వారా మహిళలు



సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి ప్రేరేపించడమే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ గజగంటి ప్రభాకర్, సూపర్వైజర్ సిహెచ్ పద్మ ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత :చిట్యాల రవిచంద్ర...

మోతె జూన్ 21( ప్రజాజ్యోతి )

మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సిఐటియు గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, పాటు గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కలసి శుక్రవారం స్థానిక ఇంచార్జ్ ఎంపీడీఓ హరిసింగ్ కు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రవిచంద్ర మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయం లో గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని ముప్పై నాలుగు రోజులు సమ్మెను ఏకాభిప్రాయంతో నిర్వీర్యంగా నిర్వహించడం గమనార్హం.సిబ్బంది కి రూ. 5 లక్షలు ఇన్సూరెన్స్ రిస్కు జరిగి ప్రమాదవశాత్తు మరణిస్తే దాన సంస్కారాల కింద పది వేల రూపాయలు ఇస్తామని సర్కులర్ జారీ చేసి ఈ స్కీమ్ యొక్క విధి విధానాలు ప్రకటించగలరు అందువల్లనే అవి అమలు కావడం లేదని వాపోయారు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని



రద్దు చేసి ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందిని చేయాలని పర్మినెంట్ చేసి జీతాలు సకాలంలో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేష్, కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సలహాదారులు తిరుపతయ్య, ఆకుల వీరయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యోగా దినోత్సవం

చిలుకూరు జూన్ 21 (ప్రజా జ్యోతి) :
మండలంలోని చెన్నారి గూడెంలో శుక్రవారం యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం ఐదు నిమిషాల పాటు యోగ ఆసనాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, ఎంపీడీవో గిరిబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి పూల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



## శారీరక,సామాజిక,మానసిక, ఆరోగ్యంకు యోగ

### సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నామా నరసింహారావు



కోదాడ టౌన్ జూన్ 21 ( ప్రజా జ్యోతి)
కోదాడ,జూన్ 21:అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేలో ఇండియా కోదాడ,సూర్యాపేట జిల్లా కబడ్డీ ట్రైనింగ్ సెంటర్ కోచ్ జాతీయ క్రీడాకారులు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది మానసిక ప్రశాంతతకు జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు పోవుటకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే ఒక సాధనం అని దీనిని అన్ని రకాల వయసు గలవారు ప్రతిరోజు సాధన చేయొచ్చని తెలిపారు.ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి వయసుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్,డయాబెటిక్స్,పెరాలసిస్ రకరకాల వ్యాధులు సక్రమిస్తున్న రోజుల్లో వాటన్నిటిని అరికట్టాలంటే యోగా ఒక ప్రత్యేకమైన సాధనం అని వారు అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు యోగా సాధన చేస్తే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదంటూ వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,కోచులు మాతంగి సైదులు,తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

చిలుకూరు జూన్ 21 (ప్రజా జ్యోతి):

మండలంలోని పాలే అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## కోదాడ కోర్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం. జడ్జి శ్యాంసుందర్

కోదాడ టౌన్ జూన్ 21 (ప్రజా జ్యోతి)
యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భంగిమలు చేస్తూ యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని నిత్యం యోగా చేయడం ద్వారాశారీరక అభివృద్ధితోపాటు మానసిక సమస్యలుదరిచేరకుండారోజంతాఉత్సాహంగాహాగడపవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి. సత్యనారాయణ, బార అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే. మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు, న్యాయవాదులు ఉయ్యాల. నరసయ్య,మంద. వెంకటేశ్వర్లు కోర్టు సిబ్బందిహాపాల్గొన్నారు.



## యోగతో మానసిక ప్రశాంతత

యోగాసనాలు చేస్తున్న సూర్యోదయ వాకర్స్ సభ్యులు.

ఆలేరు, జూన్ 21, (ప్రజాజ్యోతి):
ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడి తగ్గించుకోవాలంటే యోగా ద్వారానే ప్రశాంతత లభిస్తుందని సూర్యోదయ వాకర్స్ సీనియర్ సభ్యుడు మంగ నరసింహులు అన్నారు. అంతర్జాతీయ యోగా



దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఆలేరు పట్టణంలో సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం సందర్భంగా సొసైటీ సభ్యులు యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ చేస్తూ సమాజంలో యోగాపై ఆసక్తి పెరిగింది. వయసుతో సంబంధం లేకుండా యోగా చేయవచ్చని చేయవచ్చని, యోగాలో ప్రధానంగా సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని వెచ్చించి యోగా చేస్తే వ్యాధులన్నీ దూరమై, మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యోదయ వకార్స్ సొసైటి గౌరవ అధ్యక్షులు గాజుల. రామచందర్,మాజీ అధ్యక్షులు బండి నాగయ్య, మంగ నర్సింహులు, పుట్టమల్లేష్, ఎం డి. జైనోద్దీన్, సందుల సురేష్, చొల్లేటి కనక,భూషణం, చంద్ర శేకర్,శివమల్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర బస్తి కాలనీలో సీసీ పనులు ప్రారంభం.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న ఎం ఏ ఎజాజ్.

ఆలేరు, జూన్ 21, (ప్రజాజ్యోతి):
అభివృద్ధి పనులలో భాగంగా ఆలేరు పట్టణంలోని వడ్డెర బస్తీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని ప్రధాన మార్గాలలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిధులు అందజేస్తున్నందుకు కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు ఉప్పలయ్య, అంగిడి ఆంజనేయులు, పోరెళ్ళ సతీష్, మల్లెల శ్రీకాంత్, బిజన భాస్కర్, ఆలేటి పాండు, దండుగుల యాదగిరి, మర్ల సత్తయ్య, శంకర్, శ్రీను, వల్లభ కుమార్, జట్ట సిద్ధులు, రాజు, అశోక్ గణేష్, విజయ్, శ్రీధర్, కాసుల భాస్కర్, క్రాంతి తదితరులున్నారు.

## అధిక ఫీజుల వసుళ్లపై మండల విద్యాధికారికి ఎన్ ఎస్ యు ఐ ఫిర్యాదు

ఆలేరు, జూన్ 21,(ప్రజాజ్యోతి):
ఆలేరు పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం మండల విద్యాధికారి కార్యాలయం సిబ్బందికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రైవేట్ స్కూల్లో కు చెందిన కొందరు తమ అనునాయులకు చెందిన నిర్దేశిత ప్రాంతంలో పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్నారని, తప్పనిసరిగా తమ వద్ద పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫామ్స్ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, నూతనంగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫౌండేషన్ ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కుండె శివ, మండల అధ్యక్షుడు ఆలకుంట్ల దుర్గాప్రసాద్, నాయకులు వినయ్, దిలీప్, చింటూ, సన్నీ, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాధనే ఊపిరిగా ఉద్యమించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి జూన్ 21 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆ మహనీయుని వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివనీ అన్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో నాటి ఉద్యమకారులు తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో భాగస్వాములు అయ్యారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్ తడకమల్ల రవికుమార్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## రామడుగు రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో గల రామాలయంలో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి నరేష్ కుటుంబ సమేతంగా సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రామాలయం కమిటీ శాశ్వత చైర్మన్ బచ్చు పురుషోత్తం గుప్తా ఆదేశాల అనుసారంగా ప్రతినెల పౌర్ణమి రోజున సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం భజన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో భక్తులు ప్రతినెల పౌర్ణమి రోజు రామాలయంలో నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతానికి రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు గ్రామ భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ.... ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన వెంటనే తాను రైతు పక్షపాతినని నిరూపించుకున్నాడని, పీఎం కిసాన్ పథకం కింద ప్రతి భూమి ఉన్న రైతుకు ఖాతాలో 2000 రూపాయలు జమ చేశాడని, అదేవిధంగా, అన్ని రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించడం పైన కూడా హర్షం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లూరి రాజేశ్వర్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి, కనగందుల గోపి ,రంజిత్ రెడ్డి, సూరు నీడ గోపి, సంద్ర శంకర్, బాబురావు, గంగాధర్, శ్రీనివాస్, రొండ్ల భూమారెడ్డి, రొండ్ల ప్రశాంత్ రెడ్డి, బాదాల ప్రేమ్ కుమార్, ప్యాట్ల నవీన్, బాదాల ప్రవీణ్, గూడెం సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అందిస్తున్న
## డిజిటల్ విద్యాబోధనను పరిశీలించిన యువకులు



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధాన ఉపాధ్యాయులు ఆహ్వానం మేరకు గ్రామ యువకుల తరుపున మరియు పూర్వ విద్యార్థు లు పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో మంచి వసతులు మరియు టెక్నాలజీ తో కూడిన విద్య ను విద్యార్థులకి అందిస్తున్నారని, గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, చాల సంతోషంగా వుందని ,గ్రామ ప్రజలందరూ పాఠశాల అభివృద్ధి కి తోడ్పడాలని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా అతి త్వరలో పాఠశాలలో విద్యార్థులకు వొకేషనల్ కోర్సు, సెల్ఫ్ డిఫెన్స్ , స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, అలాగే పూర్వ విద్యార్థులు, వీడీసీ సభ్యులు, బాబురావు, గోపి,మారుతి,ఒడ్డెన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ పితామహుడు, తొలి, మలిదశ ఉద్యమాల సారధి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 13వ వర్ధంతిని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య జయశంకర్ సార్ చిత్రవటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ..... పోరాటాల ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ బాల్యం నుండి అనేక ఉద్యమాలల్లో పాల్గొని తెలంగాణ ఉద్యమానికి దశ-దిశగా ప్రజలను చైతన్య పరుస్తూ, ఉద్యమ తెలంగాణ కీర్తి పతాక చిహ్నంగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రస్ఫుటంగా వివరించే ఎన్నో పుస్తకాలు రాసి, ఉద్యమాలను చేసి, యావత్ ప్రజానికాన్ని పల్లె పల్లెను జాగృతం చేసిన తెలంగాణ ధన్కత్, జంగ్ సైరన్ జయశంకర్ అని అన్నారు. ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలలో తన భావజాలంను రాష్ట్ర ప్రాముఖ్యతను వినిపించిన తెలంగాణ ఉద్యమ సూరీడు జయశంకర్ అని అన్నారు. సబ్బండ వర్ణాల ప్రగతి కోసం అసమానతలు లేని సామాజిక తెలంగాణ రాష్ట్ర వికాసంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమై తెలంగాణ అమర వీరుల స్వప్నాలకు ప్రమిదలం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.

## నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీకి కారకులైన దోషులను శిక్షించాలి

– ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డి జూన్ -21 (ప్రజా జ్యోతి )** నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీకి కారకులైన దోషులను శిక్షించి 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడేశారని ఓవైపు మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, ప్రకటించిన ఫలితాలు అనేక అవకాశాలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమాన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ పరీక్ష పత్రాలను లీక్ చేయడం వల్లనే ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని అన్నారు. కేవలం హరియానాలో ఒకే పరీక్ష కేంద్రంలో రాసిన 8 మంది విద్యార్థులకు టాప్ ర్యాంకు ఏకంగా 720 మార్కులు రావడం దేశాన్ని ఆచార్యానికి గురి చేసిందని అన్నారు. పేపరు లీకేజీ వ్యవహారం ఏస్థాయిలో జరిగిందో అర్థం అవుతుందని వెంటనే దీనిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ చేపట్టాలని పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని, ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, యూత్ మండల అధ్యక్షులు సంతోష్, పట్టణ యూత్ అధ్యక్షులు సిద్దు,నాయకులు ప్రకాష్,సతీష్ ఆజార్,సాయిబాబాగౌడ్, షేకవత్ అలీ,గఫర్, గోవింద్ ,అశోక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచండి

– అర్హులైన రైతులందరికి ప్రయోజనం చేకూర్చాలి – అధికారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ దిశానిర్దేశం



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 21 :** ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని బోధన్ నియోజకవర్గ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోధన్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆయా మండలాలలో ధరణి పెండింగ్ దరఖాస్తులపై శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులపై చర్చించారు.వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. తహసీల్దార్లు తమ లాగిన్ లో ఏ ఒక్క ధరణి దరఖాస్తు సైతం పెండింగ్ లో ఉండకుండా నాలుగు రోజుల వ్యవధిలోపు అన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. మ్యుటేషన్, సక్సేషన్,నాలా కన్వర్షన్, ఖాతా మెర్జింగ్,పాస్ పుస్తకాలలో డేటా కరెక్షన్, టీఎం-33 తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని సూచించారు. దరఖాస్తుల సత్వర పరిశీలన కోసం అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని బోధన్ ఆర్డీఓను ఆదేశించారు.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు బ్యాంకుల నుండి పంట రుణాలు పొందడంతో పాటు భూమి హక్కులు, ఇతరాత్ర అనేక అవసరాలకు పట్టా పాస్ పుస్తకాలు ఆవశ్యకంగా మారాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ధరణి ద్వారా దరఖాస్తులు చేసుకున్న రైతుల అర్జీలను వెంటదివెంట పరిశీలిస్తూ అర్హులైన వారికి ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అప్పుడే అటు ప్రభుత్వానికి, ఇటు అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు.బోధన్ నియోజకవర్గం పరిధిలో 10,013 దరఖాస్తులు రాగా, ఇప్పటికే 8592 దరఖాస్తులు పరిష్కరించారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మిగతా 1421దరఖాస్తులను సైతం వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బోధన్ నియోజకవర్గం పరిధిలో అర్హత కలిగిన ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయించేందుకు కలెక్టర్ ను ఆహ్వానించి రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.అన్ని మాడ్యూల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను నాలుగైదు రోజుల్లోపు క్లియర్ చేయాలని అధికారులకు గడువు విధించారు. సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఆయా మండలాల తహసీల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాలపై సమగ్ర విచారణ జరపాలి

– యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 21 :-** జిల్లా వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలో ఫీజులపై వాటి వసతులపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ శుక్రవారం యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సంజయ్ తల్లారే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలో కనీసం వసతులు లేకుండా మీన్స్ నీట్ తరగతిలో చేరితే కచ్చితంగా సీటు వస్తుందని తల్లిదండ్రులు మోసం చేస్తూ లక్షలది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ కనీసం అనుభవం లేని ఫ్యాకల్టీతో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు.అనేక కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదిలో మూత్రశాలలో మరుగుదొడ్లు లేకుండా కళాశాలల ను నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులకు,అధికారులు అమ్ముడుపోవడం వలన కళాశాలపై విచారణ జరపడం లేదని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా విస్తరించాయని వారికి నచ్చిన విధంగా వ్యవహరించారని తెలిపారు.ఈ ప్రభుత్వము అయినా ఆ కళాశాలపై కట్టడి చేయాలని కోరారు. నిజామాబాద్,కామారెడ్డి డి ఐ ఈ ఓ లపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కళాశాలలపై విచారణ ఆదేశించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లాలో దశలవారీగా ఆయా కళాశాల ముందు కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగేష్, ఉపాధ్యక్షులు అరుణ్, నాయకులు రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రురల్ నియోజక వర్గానికి అధిక నిధులు మంజూరు చేయించాలి



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** నిజామాబాద్ ఎంపీ గా ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం మొదటిసారి జిల్లాకి వచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్ ను జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జిల్లా బిజెపి కమిటీ కార్యదర్శి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మండల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి రురల్ నియోజక వర్గం అభివృద్ధి కి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కోరడంతో సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రాజేశ్వర్,రామస్వామి,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ధారణ, పతంజలి ఆద్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం ర్యాలీ

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 21 :-** ధారణ,ఓం యోగశాల,పతంజలి ధ్యాన యోగ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సంధర్భంగా 500 మందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థులతో టిటిడి కళ్యాణ మండపం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ రాజేశ్వర్, ఉదయ్ మహారాజ్, విద్యా వికాస్, ఇందూర్ విద్యా సంస్థల యాజమాన్యాలు శ్రీనివాస్, కొడాలి కిషోర్, ఆర్య సమాజ్ ప్రముఖులు ప్రదీప్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నాగిరెడ్డిపేట్ జూన్ 21(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సిద్దార్థ జూనియర్ కళాశాలలో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం విద్యార్థులు, ఉపాధ్యాయులు చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్ మాట్లాడుతూ యోగాతో మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యమే కాక, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని సూచించారు. యోగా సాధన విద్యార్థులు చేయటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలగటమే కాక ఏకాగ్రత పెరిగి, చదువులో బాగా రాణిస్తారని అన్నారు.

## ఘనంగా యోగా డే



**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ యోగా డే ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కనగందుల గోపి యువకులకు పలు రకాల యోగ ఆసనాలను నేర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు ఆహారపు అలవాటులను కూడా మార్చుకున్నారని ప్రస్తుత తిండి మందులతో కూడికలుషితమైందని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం యోగాను తప్పకుండా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

### ఊట్‌పల్లి గ్రామ ఊర చెరువు అలుగు
### తూము మరమ్మతులకు నిధులు మంజూరు చేయండి



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 21 :-** బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామ ఊర చెరువు అలుగు తూము మరమ్మత్తులు చేపట్టాలని మాజీ మంత్రి వర్యులు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కి గ్రామ కాంగ్రెస్ నాయకులు విన్నవించారు.వర్షాకాలం దృష్ట్యా రైతులకు ఇబ్బంది కలగకూడదని సమస్య విన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు,రైతులు, గ్రామస్థులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

### తాత్కాలిక విద్యాబోధనకు
## అభ్యర్థులనుండి దరఖాస్తుల ఆహ్వానం

**సిరికొండ, జూన్ 21 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో స్కూలు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్య బోధించుటకు గంటల ప్రాతిపదికన (తాత్కాలిక) పనిచేయుటకు పీజీ,బీఈడీ విద్యార్హత కలిగిన పిజిటి రసాయన శాస్త్రం సంబంధించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ పాలే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయదలచిన వారు 25వ తేదీ లోపు పాఠశాలలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకై 9866665604 మొబైల్ నెంబర్ లో సంప్రదించగలరని తెలిపారు.

### విజయ సాయిలో ఘనంగా యోగ దినోత్సవం



**బోధన్ టౌన్ :-జూన్ 21 (ప్రజా జ్యోతి)** బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగ దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే యోగను అభ్యాసించాలని సూచించారు.ఇందువల్ల మానసిక సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. మానసికంగా దృడంగా ఉండటం ద్వారా మంచి మార్కులు సాధించ గలుగుతారని అన్నారు.మండల విద్యాధికారి నాగనాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత పెంచుకోవడానికి యోగ ఎంతో ఉపయోగ పడుతుందనీ అన్నారు. యోగ నేర్చుకున్న విద్యార్థి మంచినడవడి క కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దబడతారని అన్నారు.ప్రతి రోజు కొంత సమయం యోగకు కేటాయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో తాము ప్రత్యేక పద్ధతులను పాటిస్తామని అన్నారు.యోగ అభ్యాసాన్ని పాఠశాలలో భాగం చేశామని అన్నారు.ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ అచన్ పల్లి సభ్యులు రామక్రిష్ణ,మేనేజర్ చక్రవర్తి పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన
## ఏజెన్సీ కార్మికుల బిల్లులను చెల్లించాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 21 :** పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని అందించే ఏజెన్సీ నిర్వాకుల పెండింగ్ బిల్లులను వెంటనే అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నాయకురాలు చామంతి లక్ష్మి అన్నారు. శుక్రవారం రెంజల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. గత సంవత్సరం లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాకుల వేతనాలు మరియు బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ నిర్వాహకులకు కావలసిన సదుపాయాలను కల్పించాలని అన్నారు. గ్యాస్ 500 కి ఇస్తామని ప్రభుత్వం తెలిపిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు శిరీష, భాను, సుమేధ, స్వరూప, లక్ష్మి ,జయమ్మ, గంగామణి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# నీట్ పరీక్షా పత్రం లీకేజి పై...

- సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలి
- 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రప్రభుత్వం చెలగాటం
- విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది
- మతాల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి
- నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రజాజ్యోతి :** నీట్ పరీక్షా పత్రం లీకేజి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐసిసి పిలుపుమేరకు నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు చిలుముల మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ నియోజక వర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ పరీక్షా పత్రం లీకేజిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మతాల పేరుతో బిజేపి పార్టీ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, ఉప్పల రాజేష్, న్యాయవాది జీవన్ రావ్, బొజ్జ పవన్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, ఎంపిపి ప్రశాంత్ రెడ్డి, నిజాంపేట ఎంపిపి సిద్ధిరాములు, ఆవుల గోపాల్ రెడ్డి, చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాప సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్, మనోజ్, హావేళి ఘణపురం మండల నాయకులు పరుశురాం గౌడ్, లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్ రెడ్డి, సర్దన బాలకిషన్, మెదక్ పట్టణ కౌన్సిలర్లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మేడి కళ్యాణి మదుసూదన్, షమీ, దాయర లింగం, హరిత, ఎస్.డి. జ్యోతి క్రిష్ణ, లక్ష్మి నారాయణ గౌడ్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, రామాయంపేట మండల నాయకులు సుప్రబాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస అధ్యక్షులు రమేశ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సాకేత్, దామ యాదగిరి, నిజాంపేట మండల నాయకులు వెంకట్, నజీర్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, మందుగుల గంగాధర్, పద్మారావ్, శ్రీకాంత్, లల్లూ, బన్ని, నాగరాజు, భరత్ గౌడ్, దేవుల, అమీర్, అహ్మద్, మొజాంబిల్, సూపి, ప్రేమ్ ల తో పాటు వివిధ మండలాల కాంగ్రెస పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంక్యలో హాజరయ్యారు.

## స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ యోగ దినోత్సవం

* మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ



**జహీరాబాద్, జూన్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని నిర్వ హించారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కె.సూరి కృష్ణ, జి.అనూష, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది మరియు పారాలీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్య వంతమైన జీవితం యోగవల్ల సాధ్యమవుతుందని యోగ నిత్యజీవితం లో భాగం కావాలని సూచించారు. యోగ గురువు ఆంజనేయులు యోగ యొక్క ప్రాధాన్యత, యోగ వల్ల ఉపయోగాలు, నిత్య జీవితంలో యోగ యొక్క పాత్ర అనే అంశాలపై వివరించారు. అందరిచే యోగ ఆసనాలు వేయించారు. కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, న్యాయవాదులు అందరూ యోగ అభ్యసనం చేశారు. యోగ గురువు ఆంజనేయులుకి న్యాయ మూర్తులు అభివాదాలు తెలిపి సత్కరించారు. ఉత్సాహంతో ఈ యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ న్యాయ మూర్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

-జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనీల్‌కుమార్
-ఎస్ఎంఎ ఆధ్వర్యంలో
ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు



**అందోల్, జూన్21 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని జోగిపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్నేహ మంజీర అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24వ సంవత్సరంలో పదవతరగతిలో మంచి ఫలితాలు సాధించిన ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సంద్బంగా ముఖ్య అతిథిగా హజరైన సీఐ మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించేందుకు ఎస్ఎంఏ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగపరచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. అసోసియేషన్ ఆధ్వర్యలో క్రీడలను కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవరచుకోవాలన్నారు. మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ.. చాలా కాలంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. పదవతరగ తిలో ఈ సంవత్సరం మండలంలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఎస్ఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. గోవర్ధన్‌రెడ్డి, రాంచెంద్రా రెడ్డిలు మాట్లాడుతూ ఎస్ఏఎంఏ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమా లను నిర్వహించామని, అసోసియేషన్‌లోని పేద సభ్యులకు ఆర్థికంగా కూడా ఆదుకున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప కార్యక్రమా లను చేపడతామన్నారు.

**నగదు బహమతులను అందజేసిన సీఐ**



జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంచి ప్రతిభను కనబరిచిన దేవకి నందన్ మొదటి బహుమతి, 9.7 గ్రేడ్ సంపాదించిన తులసీ రాం, రఘు, వివేక్‌లకు ద్వితీయ బహుమతుల క్రింద నగదును సీఐ అనీల్‌మార్, ఎంఈఓ బండి కృష్ణ, హెచ్ఎం నరేష్‌కుమార్, ఎస్ఎంఏ అధ్యక్షుడు సీహెచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచెంద్రారెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, వ్యాఖ్యాత మౌలానా, ఎస్ఎంఏ ఉపాధ్యాక్షుడు కేశగౌడ్, కోశాధికారి రామకృష్ణ, సభ్యులు కొత్త శ్రీనివాస్, ఆర్.కుమార్, నర్సింలు, బి.శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కాల్వ ప్రతాప్‌రెడ్డి, విఠల్‌శర్మ, మాణిక్ శర్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు తొగుట మండలంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటన



**తొగుట జూన్ 21 (ప్రజా జ్యోతి ):** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం తొగుట మండలంలో పర్యటించనున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటలకు తొగుట ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నారు.అనంతరం ఘనపూర్ లో గౌడ సంఘం కమ్యూనిటీ భవనం, ఎల్లారెడ్డిపేట లో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనం లను .జప్తిలింగారెడ్డి పల్లి లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధు లు,లబ్ధిదారులు, బీఆర్ఎస్ గ్రామ బూత్, యూత్, విద్యార్థి సోషల్ మీడియా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు హాజరై విజయవంతం కోరారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం




* జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ ప్రజాజ్యోతి :** ప్రతినిత్యం మన దైనందిక జీవితంలో యోగా చేయడం వల్ల శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయి.యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.శుక్రవారం అంతర్జాతీయయోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ, శ్రీ వశిష్ట యోగా కేంద్రం సంయుక్తంగా మెదక్ స్టేడియం లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన కావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21నయోగా దినోత్సవం జరుపుకుంటామని ఇందులో భాగంగా మన జిల్లాలో స్టేడియం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని చెప్పారు యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఆధ్యాత్మిక, ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెప్పారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం యోగా గురువు రవి నాయక్ ద్వారా యోగాలో ఉన్న అన్ని అంశాలను సాధన చేశారు. యోగ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు , యోగా గురువులు రవి, దామోదర్ రెడ్డి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ ,డిగ్రీ కళాశాల అధ్యాపకులు , సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఆనందం, నెహ్రు యువ కేంద్ర కోఆర్డినేటర్ కిరణ్ ఫుట్బాల్ ,అథ్లెటిక్స్ క్రీడాకారులు, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు ,వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ ఉద్యోగులు ఆయుష్ బృందం వివిధ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సిద్ధాంతకర్త

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత
ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

**మెదక్ ప్రజాజ్యోతి :** శుక్రవారం రోజు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి. జగపతి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయినారు. అందరి హృదయాలలో నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, భీమరి. కిషోర్,నాయకులు మోచి. కిషన్, నగేష్ మహమ్మద్, దత్తు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులపై డీఎం వేధింపులు

మెదక్ డిపో వద్ద కార్మికుల నిరసన



**మెదక్ ప్రజాజ్యోతి :** ఆర్టీసీ కార్మికులు పని ఒత్తిడి పై ఆందోళనకు దిగారు. రెస్ట్ లేని పని వల్ల అనారోగ్యం బారిన పడిన కనికరం లేకుండా పని చేయిస్తున్నారని ఆగ్రహించిన కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టిన ఘటన మెదక్ ఆర్టీసీ డిపోలో శుక్రవారం నెలకొంది. ఆర్టీసీ డ్రైవర్ల పై మెదక్ డిపో మేనేజర్ సుధ, సీఐ వేధింపులకు గురిచేస్తున్నారని ఛార్జ్ ఇప్పిస్తున్నారని ఆరోపిస్తూ మెదక్ డిపో ముందు 60 మంది డ్రైవర్లు స్వచ్ఛందంగా విధులు శాంతి యుతంగా నిరసన చేపట్టారు. బహిష్కరించి శాంతి యుతంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ.. టిమ్స్ డ్యూటీ చేయాలని నెల రోజుల నుంచి డిపో మేనేజర్, సీఐ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారం ముందు డిపో మేనేజర్కు నోటీస్ అందజేశామని తెలిపారు. ఇంటి దగ్గర 10 గంటలు కూడా ఉండలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. హోటల్లో భోజనం చేసి డిపోలో పడుకుని డ్యూటీ చేస్తున్నమని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంతి లేకుండా డ్యూటీ చేయడంతో 10 మంది డ్రైవర్లు అనారోగ్యం పాలై హాస్పిటల్లో ఉన్నారన్నారు. గతంలో ఒక ట్రిప్పు జేబీఎస్ వెళ్లి వస్తే డ్యూటీ అయిపోతుండేదని ఇప్పుడు అదనంగా ఒక ట్రిప్పు జేబీఎస్ పెట్టి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని భార్య పిల్లలను చూసుకో లేకపోతున్నం అన్నారు. ఇంటి దగ్గర డెడ్ బాడీ ఉంటే కూడా లీవులు లేవనే పరిస్థితి ఉంది అన్నారు. డ్రైవర్ ట్రిమ్ డ్యూటీ చేయకపోతే డ్యూటీలు కూడా కేటాయించక పోవడంతో చాలా సార్లు డ్రైవర్లు వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ఆర్టీసీ డిప్యూటీ అర్ ఏం దైవ దినం వివరణ కోరగా అధిక పనిభారం లాంటిది ఎక్కడ ఉండదని, వారికి ట్రిమ్ డ్యూటీల అంటే ఇక్కడ వారికి కేటాయించడం జరుగుతుందనీ అన్నారు. ఆర్టీసీ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాల్సి ఉంటుందని అన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 21** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో శుక్రవారం రోజున జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ సత్య గ్రూప్ ఆఫ్ చైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినిత్యం మన దైనాందిక జీవితంలో యోగా చేయడం వల్ల శరీరానికి మానసిక రుగ్మతలు దూరమవుతా యని యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని గత పది సంవత్సరాల గీతం ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్క తాటిపై తీసుకువచ్చి యోగా వలన కలుగు ప్రయోజనాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన జాతీయ స్థాయిలోని కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిదని అన్నారు అందుకే పదోవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచ దేశాల్లో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లేశం గోవర్ధన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర విద్యా శాఖా మంత్రి రాజీనామా చేయాలి



జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ డిమాండ్

**మెదక్ నర్సాపూర్ ప్రజాజ్యోతి :** అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలో శుక్రవారం నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్ఛార్జి రాజి రెడ్డి లతో కలిసి మెదక్ జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమని నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. నీట్ పరీక్షని బాధ్యతగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం ,ఎన్ టీ ఏ విఫలమైయ్యాయి అన్నారు. జూన్ 14 నా విడుదల కావాల్సిన నీట్ పరీక్ష ఫలితాలు 10 రోజుల ముందే విడుదల చేశారంటేనే అర్థం చేసుకోవచ్చు అన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి విచారణ జరిపించాలి డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించే వరకు పోరాటం చేస్తామని నీట్ పరీక్ష రద్దు చేయడం తో పాటు ఎన్ టీ ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నీ రద్దు చేయాలి. నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన వారికి తగిన శిక్ష వేయాలి..యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సుహాసిని రెడ్డి, సుప్రభాత రావు, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షులు సుజాత, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ అధ్యక్షులు,గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్ ( గజినీ ) కాంగ్రెస్ పార్టీ నాయకులు, యుత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల స్థాయి క్రీడ పరీక్షలు

మండల విద్యాధికారి నర్సమ్మ

**రాయపోల్ జూన్ 21 ప్రజా జ్యోతి:** రాయపోల్ & దౌల్తాబాద్ క్రీడా పాఠశాలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల స్థాయి క్రీడా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ నర్సమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ హకింపేట్ క్రీడా పాఠశాలలో ఎంపిక కొరకు ఈ నెల 25వ తేదీన మూడంచల ఎంపికలో భాగంగా రాయపోల్ మండలంలోని విద్యార్థులు 01.09. 2015 నుండి 30.08.2016 మధ్య జన్మించి నాలుగవ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల వయసు గల వారు క్రీడాకారులు బోనఫైడ్, మూడు పాస్ ఫోటోలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ నందు ఉదయం 10:00 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆమె తెలిపారు. రాయపోల్ మండలంలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

పరిగి, జూన్ 21 : (ప్రజా జ్యోతి)
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పరిగి పట్టణంలో పతంజలి యోగాసమితి – భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా మహోత్సవంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పాల్గొని యోగా గొప్పతనాన్ని వివరించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పలు





యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లోడు టిప్పర్ల ద్వారా ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు

నవాబుపేట్ జూన్ 21 (ప్రజా జ్యోతి) నవాబు పేట్ మండల కేంద్రంలో కొన్ని రోజులుగా మెయిన్ రోడ్డుపై నడుస్తున్న లోడు టిప్పర్ల ద్వారా ద్విచక్ర వాహరదారులు ఇబ్బంది పెడుతున్నారని



తెలిపారు. లోడుతో వెళుతున్న టిప్పర్లు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పైన రోజంతా తిరుగుతూ ఉండడంతో వాటి వెనక వచ్చే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. ఈ వాహనాలు నడుస్తున్నప్పుడు వాహనంలో నుంచి దుమ్ము వచ్చి కంటిలో పడుతుందని టిప్పర్ లో నుంచి మట్టి కింద పడిన ఆ మట్టి పైనుంచి లోడు టిప్పర్లు వెళ్లడం వల్ల దుమ్ము లేచి ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. మట్టి కింద పడకుండా టిప్పర్ పైన కవర్ కప్పాలి కానీ ఏ విధమైనటువంటి కవర్ లేకుండా నడిపించడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అధికారులు స్పందించి లోడ్ టిప్పర్ పై కవర్ కట్టేలా కింద పడకుండా అధికారులు సూచించాలని తెలిపారు.

## జిల్లా ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటాం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 21(ప్రజా జ్యోతి):
వికారాబాద్ జిల్లా ఎస్పి గా నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఛార్జ్ తీసుకున్నారు. అంతకుముందు నూతన ఎస్పీకి జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్ పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ కి ఎఆర్ పోలీస్ అధికారులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో



ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో శాంతభద్రతలకు ఎలాంటి విఘాతం కల్గకుండా పని చేస్తామని, నేరాలపైన ప్రత్యేక దృష్టి కేంద్రికరిస్తానని, జిల్లా లోని పోలీస్ అధికారులందరు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను తెల్సుకుంటారని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన పోలీస్ అధికారులకు నేరుగా సంప్రదించవచ్చునని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవ్వరుకూడా ముఖ్యంగా యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దన్నారు. గంజాయి అమ్మే వారిపై నిఘా పెట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మే వ్యక్తుల గురించి గాని వ్యాపారం చేసే వ్యక్తుల గురించి గాని సమాచారమందిస్తే వారి వివరాలు గొప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం జిల్లాలోని డిఎస్పి అధికారులు, ఇన్స్పెక్టర్లు జిల్లా ఎస్పీని కలిశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, పరిగి డిఎస్పి కరుణసాగర్ రెడ్డి, జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డిఎస్పి జానయ్య , ఎఆర్ డిఎస్పి వీరేష్, ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

- బాధ్యులను కఠినంగా శిక్షించాలి.
- పేపర్ లీకేజ్ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.
- వెంటనే రాజీనామా చెయ్యాలి.
- నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి..!!

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్.

పరిగి, జూన్ 21 : (ప్రజా జ్యోతి)
నీట్ పరీక్ష నిర్వాహలలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత





వహిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిపిఎం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి అంశంపై ట్వీట్ చేసే నరేంద్ర మోడీ, పది రోజులైనా ఎక్కడ నీట్ అవకతవకలపై మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. మణిపూర్ ఘటనపై మరి మూడోసారి ప్రధాని అయినప్పటికీ కూడా మాట్లాడకపోవడం మోడీ పరిపాలనకు నిదర్శనం అని అన్నారు.
పరీక్ష పై చర్చ అని విద్యార్థులు పరీక్ష రాసే ముందు పరీక్షలో ఎలా వ్యవహరించాలో మాట్లాడే మోడీ నీట్ పరీక్షలో ఇంత అవినీతి, అక్రమాలు జరగాయాన్ని గత పది రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేస్తుంటే మోడీ మాత్రం ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మోడీ మన్ కి బాత్ ఎక్కడ పోయింది అని ప్రశ్నించారు.
నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమై లక్షలాదిమంది భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టి ఏ)ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పరీక్ష పేపర్ లికేజీలు బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా వంటి బిజెపి, దాని భాగస్వామి పక్ష పాలిత రాష్ట్రాలలో అధికంగా జరుగుతున్నాయని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఒక విద్యార్థి కి బదులు మరో విద్యార్థి పేపర్ రాయడం అటువంటి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. హరిహాలలో జాజర అనే సెంటర్లో ఆరు మందికి 720 మార్కులకి 720 మార్కులు రావడం ఆశ్చర్యం అని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేయడానికి 50లక్షల నుండి కోటి రూపాయలు అవినీతి జరిగిందని అన్నారు. 1563 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కుల పేరుతో ఎన్ టి ఏ 150 మార్కులు కలిపి మిగతా విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు.
తెలంగాణలో గ్రూప్ వన్ పేపర్ లీక్ అయినప్పుడు గగ్గోలు పెట్టినా తెలంగాణ బిజెపి నేతలు గత పది రోజుల కింద లికైనా నీట్ పేపర్ పై ఎందుకు మౌనంగా ఉన్నారో తెలంగాణ బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని అని సిపిఎం నాయకులు ప్రశ్నించారు.
ఏళ్ళు తరబడి విద్యార్థులు నిరీక్షించి కష్టపడి చదివి నీట్ పరీక్ష రాస్తారు. అలాంటి నీట్ పరీక్ష నిర్వహించడం చేతగాని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని ఆయనే సందర్భంగా ప్రశ్నించారు.
కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉ ఒడడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్యయ్య, రఘురాం, సీఎహ్. సత్యయ్య, శేఖర్, ప్రభు, వెంకటయ్య, చంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు

-చిన్నారులకు సులభతర బోధనపై ప్రత్యేక ప్రణాళిక

- తాండూరు సిడిపిఓ శ్రీలక్ష్మి

తాండూర్ జూన్ 21 ప్రజా జ్యోతి :-
పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడి టీచర్లకు



ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తాండూరు సిడిపిఓ శ్రీలక్ష్మి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం, నూతన జాతీయ పాఠ్య ప్రణాళిక-2024 ప్రకారం మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలో సులభంగా బోధించే విధంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం నుంచి తాండూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు, స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రీస్కూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు . తాండూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 268 మంది అంగన్వాడీ టీచర్లను 8 బ్యాచులుగా విభజించి ఈనెల 20 నుంచి వచ్చే నెల 18 వరకు పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమన్నారు. ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులలో మూడు నుంచి ఆరు సంవత్సరాలలోపు వారే ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరు శాతం మరింతగా పెంచే విధంగా ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ మాసం వరకు ప్రత్యేకంగా రూపొందించబడిన పాఠ్య ప్రణాళిక ఆధారంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రచురితం చేసిన ప్రియదర్శిని, పూర్వ ప్రాథమిక విద్యా కరదీపిక అను రెండు పుస్తకాలను ప్రతి అంగన్వాడీ టీచర్ కు అందజేశామన్నారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి వరకు ప్రజా పాలన దరఖాస్తులు 148 దరఖాస్తులు.


నవాబు పేట్ జూన్ 21 ( ప్రజా జ్యోతి)నవాబుపేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తు శుక్రవారం వరకు మొత్తం 148 దరఖాస్తులు అందినవని ఎంపీడీవో అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గృహ జ్యోతి పథకం కింద లబ్ధిదారులకు విద్యుత్ 200 యూనిట్ల లోపు ఉన్నవారికి ప్రభుత్వం



జీరో బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఎవరికైతే జీరో బిల్లు రాలేదో వారందరూ ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ పెట్టడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నుండి ఇప్పటివరకు 148 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఇంకెవరికైనా జీరో బిల్లు రాకుండా ఉన్నట్లయితే ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 21(ప్రజా జ్యోతి):
యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శు




భప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ లోని ఇమ్రాన్ జిమ్ లో ఆయన సూర్య నమస్కారాలు, యోగా ఆసనాలు చేశారు. యోగా చేసి అందరిని ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ... ప్రతి రోజు యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరుతాయన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆర్యోగంతోపాటు మనసిక ప్రశాంతత ఉ ఒటుందని శుభప్రద్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమ్ ట్రైనర్ ఇమ్రాన్, సుజీత్, చంద్రకాంత్, పద్మాకర్. ప్రవీణ్, విష్ణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,జూన్ 21(ప్రజాజ్యోతి):
జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి వెన్నంటి ఉండి,రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ





కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,సీనియర్ నాయకులు కొండల రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,మోహన్ రాజ్, కృష్ణ రెడ్డి,భేరి రామ్ చందర్ యాదవ్,వార్డ్ మెంబర్ శ్రీకళ,వార్డ్ మెంబర్ రాంబాబు,సీనియర్ నాయకులు గోవింద్ చారీ, పద్మా రావు, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్,యాదగిరి, రమేష్, మహేందర్,నయీమ్,వెంకట్ రెడ్డి,సుభాష్, శేఖర్, నర్సింహా,సత్యనారాయణ,అజీమ్, రహీమ్, రవికిరణ్, లవ కుమార్,సత్యనారాయణ మూర్తి,రంజిత్,నటరాజ్,యాదగిరి,కుటుంబ రావు, జమ్మయ్య,తుకారామ్,మహేష్ చారీ,శ్రీనివాస్, అలీం,దానయ్య, శ్రీనివాస్,మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి,సౌజన్య,కుమారి,సుధారాణి, కళ్యాణి,రోజా రాణి,శశికళ,రమాదేవి,సుజాత, స్వరూప,సుజాత,జయమ్మ, రాములమ్మ,ముంతాజ్ బేగం,దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

## యోగతో మరింత ఆరోగ్యం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
వికారాబాద్ ప్రతినిధి, జూన్ 21(ప్రజా జ్యోతి):
ప్రతి రోజు యోగ చేయడం వల్ల మనిషి ఆరోగ్యం బాగుంటుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఉదయం యోగ వల్ల మనసు ప్రశాంతతంగా, ఉత్సాహంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉందని చెప్పారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా ప్రజలందరికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## అతిథితులకు బొకేలను ఇవ్వ వద్దు - రైతులను రక్షించుదాము



**శంకరపట్నం, జూన్ 21 (ప్రజా జ్యోతి)** నిరోధాలు మరియు సంకోచం పక్కన పెడితే. పుట్టిన రోజున, పెండ్లి ఫంక్షన్ లలో పూల బొకేలకు బదులు, పండ్లను ఇచ్చే పద్ధతి మొదలు పెట్టకూడదా? ఎందుకంటే ప్రజలు తరచుగా ఇచ్చిన బొకేలను వదిలివేస్తారు. రైతులు పండించే కూరగాయలు, మరోవైపు, తినవచ్చు. గులాబీకి బదులుగా, మీరు జామ, పచ్చి మామిడి, నిమ్మ, ఉసిరి, సపోటా మొదలైన చవకైన కాలానుగుణ పండ్లను కూడా ఇవ్వవచ్చు. బుట్ట పరిమాణాన్ని బడ్జెట్ ప్రకారం సర్దుబాటు చేయవచ్చు. బుట్టను ప్లాస్టిక్‌తో చుట్టే బదులు, మీరు కాటన్ క్లాత్‌ని ఉపయోగించవచ్చు. వివిధ కూరగాయలు చాలా ఖరీదైనవి అయితే, మీరు కేవలం ఒకటి లేదా రెండు ఇవ్వవచ్చు. ఈ మార్పు మన రైతు సోదరులకు కూడా మన కృతజ్ఞతలు తెలియజేస్తుంది. ప్రాచీన కాలం, ఆచారాలను గుడ్డిగా అనుసరించడం కంటే మన భారతదేశం సాంస్కృతిక విధానాలను స్వీకరించడం ఎల్లప్పుడూ మంచిది. ఈ చిన్న సంజ్ఞ మన చిన్న మరియు సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితిని కొంత వరకు మెరుగుపరుస్తుంది. చిన్న చిన్న మార్పులు సమాజంలో గణనీయమైన విప్లవాన్ని తీసుకురాగలవు.

## మానసిక ప్రశాంతతకు యోగ దోహదపడుతుంది





**సుల్తానాబాద్, జూన్ 21 ( ప్రజా జ్యోతి ):** ప్రతీ ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అన్నారు. జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదపడుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత యోగాసనాలు వేయించి యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పి ఈ టి లు బొల్లి సత్యనారాయణ ఇక్బాల్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





**సుల్తానాబాద్ జూన్ 21 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి పట్టణానికి చెందిన యోగా మాస్టర్ యెల్లే మల్లేశం వివిధ యోగ ఆసనాలు నేర్పించి వ్యాయామం చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాయామం జరుగుతుందని, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా మాస్టర్ ఎల్లె మల్లేశం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ , ఎజీపీ మేకల తిరుపతి రెడ్డి, న్యాయవాదులు ఆకారపు సరోత్తం శ్రీరాములు, అవునూరీ సత్యనారాయణ, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, గజభీంకార్ గోపీనాథ్, కోర్టు సూపరింటెండెంట్ హరనాథ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:** కరీంనగర్ లో బీఆర్ఎస్ కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఈరోజు ఉదయం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. పూలమాల వేసి శాలువాతో సన్మానం చేశారు. జ్యోతినగర్, కోతిరాంపూర్, కిసాన్ నగర్, విద్యానగర్ కార్పొరేటర్లు గంధం మహేశ్, ఐలేందర్ యాదవ్, ఎడ్ల అశోక్, కచ్చు రవి తదితరులు బండి సంజయ్ ను కలిశారు. బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్న ఆయా నేతలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి నుండి బండి సంజయ్ అంచెలంచలుగా ఎదిగి కేంద్ర మంత్రి కావడం ఆనందంగా ఉందన్నారు. రాంపూర్ లో కలుషిత వాతావరణం సృష్టిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని బండి సంజయ్ ను కోరినట్లు కార్పొరేటర్ ఐలెందర్ యాదవ్ చెప్పగా, కిసాన్ నగర్ లో ఉన్న దేవాలయాలను సందర్శించాలని కోరినట్లు ఎడ్ల అశోక్ పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పోరేటర్ కచ్చు రవి



**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్ట మొదటిసారిగా కరీంనగర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం 38 వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి ఆయనను మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ తాను ఈ స్థాయిలో ఉండడానికి కారణం బండి సంజయ్ కుమారే నని, నా రాజకీయ గురువు కూడా ఆయనేనని చెప్పారు. బిజెపిలో సాధారణ కార్యకర్త స్థాయి నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ చేరుకోవడం సంతోష కరంగా ఉందన్నారు. బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో నడవడానికి ఎంతోమంది ఎదురుచూస్తున్నారన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

– జీవితంలో యోగా ఒక భాగం – సర్వ వ్యాధుల నివారణ సాధ్యం

– కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ దీన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కరీంనగర్ జ్యోతి నగర్ లోని మున్సిపల్ గ్రౌండ్లో శుక్రవారం ఉదయం జరిగిన యోగా కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. సర్వ వ్యాధుల నివారణకు యోగాన్ని పరిష్కార మార్గం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. 2014 లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కోరిక మేరకు ఐక్య రాజ్య సమితిలో ప్రకటించిన తర్వాత దాదాపు 196 దేశాల్లో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. శారీరక మానసి కొల్లాసానికి, అధ్యాత్మిక చింతనకు యోగా తప్పని సరని సమాజంలో అందరికీ అవగాహన వచ్చిందని తెలిపారు. ప్రతి రోజు అందరూ యోగా చేసిన తర్వాతనే బయటికి వెళ్లాలని సూచించారు. అన్ని అన్ని వ్యాధులకు పరిస్కారం యోగా, ఇది కేవలం ఆషామాషగా చెప్పడం లేదన్నారు. అనేక మంది దీని మీదా సర్వేలు చేసి స్పష్టం చేశారని వెల్లడించారు. చిన్న పెద్ద ముసలి అనే తేడా లేకుండా యోగా చేయడం చూస్తున్నామని పేర్కొన్నారు. మన శ్రేయస్సు తో పాటు సమాజ శ్రేయస్సు కోసం యోగా అనేది చక్కని పరిష్కార మార్గమని తెలిపారు. దేశ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో అందరు కూడా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన యోగా శాస్త్రానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ హై స్కూల్ యోగా ఉత్సవ్





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో కృషి చేస్తున్నారని మరియు వివిధ రకాల ప్రక్రియలను అమలు చేస్తున్నారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా|| వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్లో యన్.సి.సి సమన్వయంతో వేడుకగా మరియు అట్టహాసంగా ఏర్పాటు చేసినటువంటి “అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల” కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఎటువంటి ఆరోగ్య సమస్య లేకుండా జీవితాన్ని గడపాలనుకుంటారని దానికి ఎటువంటి అవరోధాలు లేకుండా చూసుకోవాలని సూచిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆరోగ్య సమజానికై చేయూతనిచ్చి ముందంజలో ఉండాలని తెలిపారు. నేడు ప్రపంచంలో చాలా మంది రోగాల బారిన పడుతున్నారని దీనికి ప్రధాన కారణం వ్యాయమం మరియు యోగా చేయకపోవడమని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగాను సాధన చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఒత్తిడినుండి ఉపశమనం పొందడమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ద్వారా ఉద్యోగాన్ని కొనసాగిస్తూ చక్కగా జీవితాన్ని కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. భారరతదేశ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్రమోడి గారు 2014 సంవత్సరంలో చేసిన ప్రతిపాదనను 2015వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి వారు ఎటువంటి సందేహం లేకుండా ఆమోధించి 21 జూన్ను అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించడం ద్వారా భారతదేశ సనాతన ధర్మాలకు ఎంతో కీర్తిని తెచ్చిపెట్టినట్లయిందని చెప్పారు. ప్రస్తుత ప్రపంచంలో ప్రతి ఒక్కరు విధిగా యోగాను రోజువారి విధిగా నిర్వర్తించి దురలవాట్లకు దూరంగా ఉండి పర్యావరణానికి హితంగా మెదిలి ఉండాలని సూచిస్తూ ప్రత్యేకంగా యువత ఎటువంటి వ్యసనాలకు బానిస కాకుండా వివిధ యోగా ధర్మాలను రోజుకు కనీసం గంటపాటు పాటించి ఆరోగ్యంగా జీవించడానికి మార్గాన్ని సుగమం చేసుకోవాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు పలు ఆసనాల విశిష్టతను యోగా గురువు ద్వారా తెలియజేశారు. విద్యార్థులు ఆలపించినటువంటి “యోగా ఒక సాధన యోగా ఒక జీవితం”, “యోగానే ఆరోగ్యానికి శ్రీరామరక్ష” గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా ఉత్సవాలు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని వివిధ పాఠశాలల్లో మరియు కళాశాలల్లో వేడుకగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యన్.సి.సి క్యాడెట్స్ పూజశ్రీ, సూర్యప్రకాష్, యోగా శిక్షకులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి – కలెక్టరేట్లో గ్రంథాలయం ప్రారంభం





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు న్యూస్ పేపర్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కలెక్టరేట్, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మికిరణ్, డీఆర్ఓ పవన్ కుమార్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం



**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:** అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూక్ష్మవ్యాయం, ఆసనములు, ప్రాణాయామం వంటి యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించారు. యోగ చేయడం వలన ప్రయోజనాలు ఆరోగ్య విషయాలు, మానసిక దృఢత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సహ సంఘచాలక్ మాన్య శ్రీ యెలగందుల సత్యం జీ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుజి, మాధవ సేవ సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ కామారపు ప్రసాద్, సమితి సభ్యులు ,నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో సీఐటీయు నిరసన



**గోదావరిఖని , జూన్ 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోని బొగ్గు బ్లాకుల ను సింగరేణి సంస్థకు కేటాయించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సి ఐ టీ యూ) డిమాండ్ చేసింది. కేంద్రం వైఖరిని వ్యతిరేకిస్తూ యూనియన్ నాయకులు,కార్యకర్తలు శుక్రవారం సింగరేణి ఆర్ జీవన్ జిడికె 1అండ్ 3, 2అండ్ 2ఏ,11 ఇంక్లైన్ తో పాటు ఓ సి పి5 లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడోసారి ఎన్నికై నెలలు గడవక ముందే దేశంలోని బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని సింగరేణి సంస్థ అన్వేషించిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను హైదరాబాదులో ఈవేలం వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి మాత్రమే కేటాయించాలని, సింగరేణి సంస్థ వేలం పాటలో పాల్గొనవద్దని సూచించారు. వేలానికి హాజరైతే ప్రైవేటీకరణ ను అంగీకరించినట్లు అవుతుందన్నారు. దీంతో సింగరేణి సంస్థ మనుగడ కోల్పోయే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్ ల వేలం లేకుండా సింగరేణి కే అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడుద్దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, జేల్లా గజేంద్ర, దాసరి సురేష్, వంగల రాములు, పి. శ్రీనివాసరావు,శంకరన్న, నంది నారాయణ, దుర్గాప్రసాద్, ఈ.వెంకటేశ్వర్లు, జె మల్లేష్, శివ పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి: మండలంలోని 9 మైల్ తండా పరిధిలోని పత్తి పంటలను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 నుండి 75 శాతం వర్షపాతం నమోదైన తర్వాత 15 నుంచి 20 సెంటీమీటర్ల లోతు తడిసిన తరువాత రైతులు వర్షా ఆధారితమైన పత్తి పంట, లేదా మొదలైన పంట విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. పత్తి మొక్కలు ఎర్రబడితే మెగ్నీషియం సల్ఫేట్ ను పిచికారీ చేయాలన్నారు పత్తిలో ఎండు తేగులు గమనించి దాని నివారణకు ఒక లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సిరైడ్ ఐదు గ్రాముల ట్రైకోడెర్మా పొడిని కలుపుకొని ఆ ద్రావణాన్ని మొక్కల మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్నపూర్ణ, మండల అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు పిడిఎం కోర్టు ఆవరణంలో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు






ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ యోగ అనేది వ్యాయామ పద్ధతి కాదని, యోగా మనిషి తాను చేరుకోగల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానమని పేర్కొన్నారు. యోగా అంటే ఐక్యం అని అర్థమని, మీరు అన్నిటితో ఐక్యమైతే అదే యోగా అని సమాజంలో వివిధ రకాల వ్యక్తులతో సామరస్యం కలిగి సమన్వయ సహకారాలతో ఉంటారని తెలిపారు. యోగా వల్ల స్ఫూర్తివంతమైన ఆలోచనలు కలిగి ఉండడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆధ్యాత్మిక మార్గాల్లో ఒకటైన యోగా చేరవలసిన గమ్యం వైపు సక్రమంగా అడుగులు వేసేలా తీర్చిదిద్దుతుందని వివరించారు. మనసుకు సుస్థిరత్వాన్ని కలిగించి ఖచ్చితమైన మార్గ సంకేతాలతో నిర్దిష్టమైన లక్ష్యాన్ని చేరుకునేలా యోగా మలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవి కుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమా మహేశ్వర రావు, జాయింట్ సెక్రటరీగా కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పిరమిడ్ వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ చంద్ర స్వామి వారి ఆల యాన్ని ద ర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ..

భద్రాచలం,జూన్ 21, ప్రజాజ్యోతి : భద్రాచలం నుండి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కుటుంబ సభ్యులతో



కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకులు సాయిబాబా, అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి, స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డి ఈ రవీందర్రావు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

### బీజేపీ మండల అధ్యక్షులు రామారావు..

తల్లాడ, జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): నిరంతరం యోగ చేయడం ద్వారానే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు సూచించారు. శుక్రవారం యోగ డే సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో యోగ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు చేసి ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లానాగులు, గాదె కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పదంలో కాకర్లపల్లి సొసైటీ

### రైతు అభివృద్దే ప్రధాన ధ్యేయం

### అత్యధిక క్రాప్ లోన్ రైతులకు ఇవ్వటమే ప్రధాన లక్ష్యం

### సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరి శ్రీరాం ప్రసాద్

ఆయన ఒక రైతు బిడ్డ... రైతులకు ఏదో చేయాలని తపన... రైతు బాగుంటేనే సమాజం, దేశం ఆర్థిక స్థితి బావుంటుంది అని ఆయన ఆలోచన... అదే ప్రకారం కాకర్లపల్లి





,రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడిగా 16:02 : 2020 బాధ్యతలు చేపట్టినాడు. ఆ రోజు నుంచి రైతులకు మంచి చేయాలనే తపనకు ముందుగా పాత గా ఉండే సొసైటీ కార్యాలయాన్ని 27 లక్షల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దాడు. సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రహరీ, 200 మెట్రిక్ టన్నుల ఎరువుల గోదాం, ఆఫీస్ సుందరీకరణ డి సి ఓ స్పెషల్ పర్మిషన్ తోటి కార్యాలయాన్ని తీర్చిదిద్దాడు. కార్యాలయానికి వచ్చే రైతులు కూర్చోవడానికి అనుకూలంగా ఉండాలని, రైతుల సమస్యలు పూర్తిగా తీర్చే ఉద్దేశంతోనే కార్యాలయాన్ని అణువుగా పెంచారు.

**ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక దృష్టి..**

ఆరుగాలం రైతు పండించిన ధాన్యం అమ్ముకొని సకాలంలోనే డబ్బులు చేతికి వస్తే ఆనందం రైతుకు చెప్పలేనంతగా ఉంటుందని మూడు గ్రామాలకు చెందిన రైతులకు 4200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే, 62 కోట్లు నగదును, 600 మంది రైతుల ఖాతాలు నగదు జమ చేసిన ఘనత ఆయనకే దక్కింది. ఎప్పటికప్పుడు రైతులకు డబ్బులు పడ్డాయో లేదో ధాన్యం దిగుమతి అయిందో లేదో ఆఫీసు నుంచి జిల్లా అధికారుల వరకు పర్యవేక్షణ చేస్తూ ఉండేవారు. అంతేగాకుండా రైతులకు ఎరువులు లోటు లేకుండా గతంలో 2,3 రకాలు ఎరువులు మాత్రమే ఉండేవని రైతులు ప్రైవేట్ షాపులలో అధిక రేటుకుకొనుగోలు




చేసేవారని.. దానివల్ల రైతుకు నష్టం వాటిల్లుతుందని , ఆ ఉద్దేశంతోనే 9 రకాల ఎరువులను ఫాక్ట్,20:20,14:35,15:15బీ15



10:26 యూరియా వంటి ఎరువులను రైతులకు ఎంత కావాలంటే అంత నిండుగా గోదాంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పచ్చిరొట్ట విత్తనాలు 50% సబ్సిడీపై 80 టన్నులు తెప్పించి రైతులకి అందించారు. ఎప్పటినుంచో పెండింగ్ లో వున్న పాత బకాయిలు 20లక్షలు పైన బకాయిలు సైతం వసూలు చేసి సొసైటీ అభివృద్ధి చేయూత గా నిలిచారు.

**మృతి చెందిన కుటుంబాలకు అండగా..**

సొసైటీలో సభ్యులు వున్న వారికి ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి 225రూపాయలు తో ఇన్సూరెన్స్ కట్టించి 12మంది మృతి చెందగా వారి కుటుంబాలకు అండగా 50వేలు అందించి వారికి అండగా నిలిచారు.

**భవిష్యత్తు ప్రణాళిక..**

రైతులకు ఆర్థికంగా చేయూతనిస్తే రైతు






వ్యవసాయలో ముందుకెళ్తారని ఈ ఖరీఫ్ సీజన్లో 7 కోట్ల రుణాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నా మని, ఎటువంటి లోటు కాకుండా, రైతుకు అండగా ఉంటానని రైతు శ్రేయస్సు కోరుకుంటాను, రైతు కోసం కొత్త పథకాలు వస్తే కచ్చితంగా నేరుగా రైతులకు అందిస్తామన్నారు.

# బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పగించాలి

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: తెలంగాణలోని శ్రావణ్ పల్లితో పాటు మిగిలిన బొగ్గు బ్లాక్ లను బేషరతుగా సింగరేణికి అప్పగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) బ్రాంచ్ కార్యదర్శి





యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా జెకె ఓసి, సిహెచ్పి, సెక్యూరిటి డిపార్ట్మెంట్ ల వద్ద బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బొగ్గు బ్లాక్ ల వేలం పాటని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు.

సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణిని ప్రైవేటికరించబోమని, ఆ ఆలోచన లేదని ప్రధానమంత్రి హోదాలో ప్రకటన చేసిన మోడీ ప్రభుత్వం నేడు జరగబోయే బొగ్గు గనుల వేలం పాటలో తెలంగాణలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను చేర్చడం దేనిని నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాలలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఇంతకుముందు ప్రైవేట్ వారికి కేటాయించిన సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్ లను కూడా సింగరేణికే కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి సింగరేణికి గనులు కేటాయించాలని లేఖ రాయాలని కోరారు. సింగరేణిలో 42 వేల మంది రెగ్యులర్, 22 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ప్రస్తుతం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని తెలిపారు. 2030 కల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపాయో ప్రమాదం ఉందని, అందుకు అదిగమించాలంటే నూతన గనుల అవష్యకత అవసరం ఉందన్నారు. నూతన గనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ప్రజలు, కార్మికుల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, జక్కుల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రావు, వాసం వెంకటేశ్వర్లు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి

### నిబంధనలు పేరుతో అర్హులను కుదింపు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం

### షరతులు లేకుండా కౌలు రైతులకు భరోసా ఇవ్వాలి.. రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా, తహశీల్దార్ కి వినతి

వైరా, జూన్ 21 ( ప్రజా జ్యోతి ): బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని, షరతులు పెట్టి రైతులను రుణమాఫీ రైతు బోరసా లో కుదించే అలోచన రాష్ట్ర



ప్రభుత్వం విరమించుకోవాలని,కౌలు రైతులకు భరోసా గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు బ్యాంకు వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కౌలు రైతులకు భరోసా ఇస్తామని హామీ ఎలాంటి మినహాయింపు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ విషయంలో ఐటీ ప్లేయర్స్ రేషన్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం నిబంధనలు విధించి రైతుల కుదించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించుకోవాలని బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతు రుణాన్ని మాఫీ చేయాలి, బంగారం బ్యాంకు లో తాకట్టు పెట్టివ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు కూడా సంపూర్ణంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ యోజన నిబంధనలు రుణమాఫీలో రైతు భరోసా అమల్లో చేయాలని చూస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

కౌలు రైతులకు బాండు లేకుండానే గుర్తింపు కార్డులు జారీ చేసి రైతు భరోసా రైతు బీమా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు , మేడా శరబంధి,తోట నాగేశ్వరరావు,పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్ కె బాబు, ఇమ్మడి సుధీర్, కామినేని రవి చిత్తారు మురళి, గుమ్మా నరిసింహరావు, తూము సుధాకర్, రోషన్,గట్టమ్మ, నాగరాజు, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

## అహంకారిత ప్రచారం చేస్తే ప్రజలే గుణపాఠం చెప్పారు..

### సీపీఎం నాయకులు మల్లెంపాటి, మాచర్ల భారతి ఎద్దేవా..

తల్లాడ, జూన్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి, 400సీట్లు వస్తాయని అహంకారపూరిత ప్రచారం చేస్తే కేవలం పొత్తులతో గెలిచే దుర్భర పరిస్థితి బిజెపికి ఏర్పడిందని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మల్లంపాటి వీరభద్రరావు, మాచర్ల భారతి విమర్శించారు. శుక్రవారం తల్లాడలో జరిగిన పార్టీ శిక్షణ తరగతుల్లో వారు హాజరై మాట్లాడారు. దేశం కుల, మతాలకు అతీతంగా పేరు ప్రఖ్యాతులు గాంచినదని, కానీ ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం వాటికి రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య మానవ సంబంధాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు వచ్చిన సీట్లను మరోసారి పునరాలోచించుకొని పరిపాలన సాగించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం పకీరమ్మ, పులి కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, సత్తెనపల్లి నరేష్, మస్తాన్, కళ్యాణం కృష్ణయ్య పాల్గొన్నారు.




## పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరం

ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ



డానియల్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ జాతీయ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాల మేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు. నిట్ పరీక్ష రాసిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదల్లపల్లి అనసూయ, కౌన్సిలర్లు వార రవి, కొక్కు నాగేశ్వరావు, పత్తి స్వప్న, మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గాలిపల్లి స్వరూప, కమలమ్మ, హిమామ్, రాములు, వర్మ, యండి ఇబ్రహీమ్, సైదా మియా, తాళ్లపల్లి ఈశ్వర్ గౌడ్, చిన్న శీను, వెంకన్న, శంకర్ చౌదరి, శివ, గణేష్, వరలక్ష్మి, నిర్మల, బాధావత్ సరోజినీ, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

సత్తుపల్లి జూన్21 ప్రజా జ్యోతి ..ఆ. సి రైతులకు వ్యవసాయ సీజన్ కావటంతో ఏరువాకను నాగలి పట్టి, పొలంతో ట్రాక్టర్ తో దున్ని వ్యవసాయాన్ని ప్రారంభించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ గురువారం మండల పరిధిలోని బేతుపల్లి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సోదరులందరూ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల పక్షపాతి అని రైతు సోదరులకు అన్ని విధాల సహకరిస్తామని,



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వారావు మన ప్రాంతం వాళ్ళు అవటం మన అదృష్టం అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్ట్ పూర్తయి మన ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది అన్నారు. ఆగస్టు నెలలోపే రైతుల రైతుల రుణమాఫీ ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు నూతన ఆధునిక పద్ధతులు గ్రామాల్లో రైతులకు వివరించాలని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు ఎట్టి పరిస్థితిలోనూ అమ్మ వద్దని రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. భూ కబ్జాల విషయం లో ఎట్టి పరిస్థితులను ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ నరసింహారావు, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఈ ఓ ఆశాజ్యోతి కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసరావు గాదె చెన్నారావు కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కోలగట్ల చెన్నారావు దొడ్డా శ్రీనివాసరావు ఇమ్మనేని ప్రసాద్ వినుకొండ కృష్ణ ఆనంద్ మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు పామర్తి నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కట్టడికి పూర్తిస్థాయిలో చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆదేశాలు

ఖమ్మం క్రైమ్ జూన్ 21 ప్రజా జ్యోతి. మాదకద్రవ్యాలు,గంజాయి సరఫరా, చట్ట వ్యతిరేక కార్యాకాలపాలు అడ్డుకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ గంజాయి కేసులపై పోలీసు యంత్రాంగంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేయడం ద్వారా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయగలమన్నారు.రైలు మార్గాలతో పాటు రోడ్డు రవాణా సదుపాయాలు ఉన్న సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించే అవకాశం వున్న గంజాయి అక్రమ రవాణాను స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ బృందాలు దృష్టి సారించాలని, సరఫరా మూలాలను కనిపెట్టి వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుల నుంచి విక్రయదారుల వరకు సరఫరా లింకుల పై పోలీసుల డేగ కన్ను ఉంచాలని సూచించారు. పనుల కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు, విద్యార్థులు, యువతను ఆసరాగా చేసుకున్న కొందరు గంజాయి స్మగ్లర్లు గంజాయి అందజేసేందుకు పాన్డబ్బాలను అడ్డాలుగా మార్చుకుంటున్నట్టు సమాచారం వుందని ఆయా అడ్డాలలో నిఘా పెట్టాలని ఆదేశించారు. గంజాయి మత్తుకు అలవాటైన యువత, కార్మికులు తమ స్నేహితులతో కలిసి పట్టణ శివారు ప్రాంతాల్లో దమ్ము కొట్టేందుకు సిద్ధపడుతున్నారని, పట్టణ శివార్లలో నిఘాపెంచి గంజాయి దమ్ముకొడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల్లోకి ఈ విష సంస్కృతి విస్తరిస్తే ఒక విద్యార్థిని చూసి మరొకరు గంజాయికి అలవాటు పడిపోయ్యే ప్రమాదం వుంటుందని కాబట్టి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వుండాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి స్కూళ్లు, కాలేజీలు, పబ్లిక్ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్ ,సిఐ స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

